

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





గురువారం 30 జనవరి 2025 పేజీలు 10


## మహాత్మాగాంధీ వర్ధంతికి ఏర్పాట్లు

# పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలకు కావల్సిన ఏర్పాట్లు ఎంతో పకడ్బందిగా ఉంచాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధ వారం ఉదయం లంగర్‌హౌజ్ లోని బాపూఘాట్‌ను జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతోకల్సి సందర్శించి,అక్కడనున్న బాపూజీ సమాధి ,సెంట్రల్ మ్యూజియం హాల్,గాంధీ విగ్రహంవద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన శాఖలవారిగా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి,30వ తేదిన గాంధీ వర్ధంతి రోజున రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి,పలువురు

మిగతా 2లో

## డ్రైనేజీ నీళ్లను తలపిస్తున్నా

# మంచినీళ్లు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : గాజుల రామారంలోని చంద్రగిరి నగర్ లోని పలు కాలనీలో మంచి నీళ్లు డ్రైనేజీ నీళ్లను తలపిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా మురుగునీరు కలిసి వస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి సరఫరా అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నీటిని తాగలేక ఇతర్రతా ఉపయోగించుకోవడానికి కూడా ఉపయోగపడకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మంచినీళ్లలో డ్రైనేజీ నీళ్లు కలిసి వస్తుండడంతో తీవ్ర దుర్గంధంగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషితమైన నీరు తాగడం వల్ల తాము తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నామని, కొంతమందికి కాళ్లు కీళ్ల నొప్పులు వాంతులు విరోచనాలు కూడా అవుతున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా గ్రేటర్ హైదరాబాద్ వాటర్ బోర్డు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రతి పౌరుని హెల్త్ ప్రొఫైల్‌ను

# రూపొందించేందుకు ప్రభుత్వ చర్యలు

### ఎండిఆర్.మై డిజి రికార్డ్ మొబైల్ యాప్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రతి పౌరుని హెల్త్ ప్రొఫైల్‌ను రూపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందు కోసం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) ఆధారిత మొబైల్ యాప్ వెబ్ దోహదపడతాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ మాడ్యూర్ హస్పిటల్ సర్వీసెస్ రూపొందించిన ఎండిఆర్.మై డిజి రికార్డ్ మొబైల్ యాప్ మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్, మాడ్యూర్ హస్పిటల్స్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ మోటూరి కృష్ణప్రసాద్, వ్యవస్థాపక సిఈఓ డాక్టర్ సరోజ్ గుప్తా, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ డాక్టర్ క్రిస్ హంప్రయ్స్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ ప్రజలు, ముఖ్యంగా వ్యాధిగ్రస్తుల ఆరోగ్యానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలుసుకోవడానికి ఎఐ ఆధారిత మొబైల్ యాప్ రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఒక ఆసుపత్రిలో చికిత్స పొందిన వ్యాధిగ్రస్తుడు మెరుగైన వైద్య సదుపాయాలు, చికిత్స కోసం తన వ్యాధికి సబంధించిన వివరాలతో మరోక ఆసుపత్రికి వెళ్ళి సంబంధిత ఆసుపత్రి రోగి వ్యాధికి సంబంధించిన వివరాలను విశ్వసించడంలేదన్నారు.

మిగతా 2లో

## ఆడబిడ్డ పెండ్లికి ఆర్ధిక సాయం

# అందించిన ఘనత కేసీఆర్ దే



అమీర్ పేట,మేజర్ న్యూస్: పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ప్రభుత్వం తరవున ఆర్ధిక సాయం అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దే అని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.తన కార్యాలయంలో అమీర్ పేట, బేగంపేట డివిజనులకు చెందిన 30మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి (21), షాదీ ముబారక్ (9) చెక్కులను బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే పేద, మధ్య తరగతి కుటుంబాలకు భరోసా లభించిందన్నారు.ఆడబిడ్డ పెండ్లికి ప్రభుత్వమే ఆర్ధిక సాయం కింద లక్ష నూట పదహారు రూపాయలు ఇచ్చిందని గుర్తు చేశారు.మాజీ సీఎం కేసీఆర్ వల్లనే నేటికి పథకం అమలులో ఉందన్నారు.పథకాన్ని అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమీర్ పేట డివిజన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ కుమార్, నాయకులు శ్రీహరి,ప్రవీణ్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,శేఖర్,కూతురు నర్సింహా,గోపిలాల్ చౌహాన్,బలరాం,ఆరిఫ్, అఖిల్,హరిసింగ్, సుమిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ వర్ధంతికి ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి :**
రాష్ట్ర మంత్రులు,శాసన సభ్యులు,ఉన్నతాధికారులు బాపూఘాట్‌ను సందర్శించి, మహాత్మాగాంధీ సమాధివద్ద నివాళులు అర్పిస్తారని ఆయన తెలిపారు. బాపూఘాట్‌లో రిసెప్షన్,బాపూ సమాధి,సెంట్రల్ మ్యూజియం హాల్‌లో శ్రద్ధాంజలి కార్యక్రమంతోపాటు గాంధీ విగ్రహంవద్ద రెండు నిమిషాలు మౌనం పాటించాల్సి ఉన్నందున,ఏర్పాట్లను ఎంతో పటిష్టంగా ఉండాలన్నారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులు వస్తారని,వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన సూచించారు. నిరంతరం విద్యుత్ ఉండాలని, సౌండ్ ప్రూఫ్ జనరేటర్ ను ఏర్పాటు చేయాలని,సౌండ్ సిస్టమ్‌లో రీ సౌండ్ ఉండకుండా చూడాలన్నారు. రెండు మెడికల్ శిబిరాలనుకూడ ఏర్పాటు చేసి,అంబులెన్స్‌నుకూడ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్యతోపాటు ఉద్యానవన,ఆర్.అండ్ బి.,ఈ.ఈ. ఎలక్ట్రిసిటీ,పోలీస్, బల్దియా తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుని హెల్త్ ప్రొఫైల్‌ను
# రూపొందించేందుకు ప్రభుత్వ చర్యలు

**మొదటి పేజీ తరువాయి :**ఫలితంగా మరోసారి ఆ వ్యాధిగ్రస్తునికి మళ్ళీ అన్ని వైద్య పరీక్షలు చేయడం వల్ల రోగి మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడన్నారు. ఇలాంటి పరిస్థితిని నివారించడానికి, ఏ ఆసుపత్రికి వెళ్ళినా ప్రజలకు సంబంధించిన ఆరోగ్య వివరాలు విశ్వసనీయంగా, అందుబాటులో ఉండే విధంగా ప్రజల సమగ్ర ఆరోగ్య సమాచారాన్ని రూపొందించాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఎఐ ఆధారిత మొబైల్ యాప్ ద్వారా ఒక వ్యక్తి పూర్తి రక్తపోటు, మధుమేహ, తదితర ఆరోగ్య వివరాలను వెంటనే తెలియజేయడం ద్వారా రోగికి మెరుగైన చికిత్సను అందించడంతో పాటు అతనికి ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందన్నారు. మరోవైపు భవిష్యత్ ఒక వ్యక్తి ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడం వల్ల అప్రమత్తమవుతారని మంత్రి వివరించారు. ఎంఎల్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రస్తుతం మెరుగైన విద్యను అందించేందుకు రాష్ట్రంలో మంచి విద్యా సంస్థలు ఉన్నాయని, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వైద్య రంగంలోని ప్రముఖ సంస్థలను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఇటీవల దావోస్ జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో మొత్తం రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చాయని, ఇందులో పలు వైద్య రంగం సంస్థలు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయని మహేష్ వివరించారు. మోటూరి కృఎష్ణప్రసాద్ మాట్లాడుతూ ఒక వ్యక్తి ముఖం లేదా శరీర అవయవాలను కేవలం 45 సెకండ్ల పాటు పరిశీలించి ఆ వ్యక్తికి సంబంధించిన పూర్తి ఆరోగ్య సమాచారాన్ని తెలియజేసే విధంగా ఎండిఆర్.మై డిజి రాకార్డ్ యాప్ రూపొందించినట్లు వెల్లడించారు.

## నిలోఫర్ ఆసుపత్రిలో పసిబాబుకు పునర్ జన్మను ప్రసాదించిన ఆసుపత్రి వైద్య బృందం

- **ప్రాణపాయస్థితిలో ఆసుపత్రిలో చేరిక- వంద రోజుల్లో ఆరోగ్యంగా కోలుకుని డిశ్చార్జ్**
- **ప్రైవేట్ ఆసుపత్రుల్లోచేరి రూ.10 లక్షలు ఖర్చుపెట్టుకుని చివరి నిమిషంలో నిలోఫర్‌కు రాక**
- **తన పసిబాబుకు పునర్ జన్మను ప్రసాదించిన నిలోఫర్ ఆసుపత్రి వైద్య బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన పసిబాబు తల్లి**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వాస్తవానికి ఆమె కరీంనగర్ ప్రాంతానికి చెందిన ఆ బాలింత టీచర్‌గా పనిచేస్తుంది. గర్భిణిగానున్న ఆ టీచర్ జగిత్యాలలోగల ఓ ఆసుపత్రిలో చేరి అక్కడే డెలివరి అయింది. ఆమెకు పండంటి పసి బాబు పుట్టాడు. అయితే ఆమెకు మగ బిడ్డ పుట్టాడనే ఆనందమే లేకుండా పోయింది. ఏందుకంటారా.....ఆమెకు పుట్టిన మగ బాబు పుట్టుకతోనే పలు వ్యాధులతో జన్మించాడు. ఇంకేముంది.... ప్రాణపాయంలోఉన్న తన పసి బాబును కాపాడుకునేందుకు ఆ బాలింత తల్లి ఏకంగా కరీంనగర్,జగిత్యాలతోపాటు బంజారహిల్స్ లోగల పలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళి సుమారు రూ. 10లక్షల మేరకు డబ్బులు ఖర్చుపెట్టి బాబుకు వైద్య చికిత్స అందించినప్పటికి, ఏలాంటి ప్రయోజనం కలుగలేదు. దీంతో దిక్కు తోచని వెంటనే నిలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రికి తన పసిబాబును చేర్పించింది. ఇంకేముంది..... ఇక్కడి ఆసుపత్రి వైద్య నిపుణులు పసి బాబు ఆరోగ్యాన్ని పరీక్షించగా, బాబుకు గ్రహణం మొర్రి,ఊపిరితిత్తులు క్రిటికల్‌గా ఉండడంతో,ఇక్కడి వైద్య నిపుణులు ఏకంగా డ్రై కీయా ఓస్టామీ (ఊపిరితిత్తుల గొట్టంకు ) రంధ్రంవేసి,బాబుకు ఆక్సిజన్‌ను అందించడం వల్లప్రాణాపా యస్థితి నుంచి కాపాడడం జరిగిందని ఆసుపత్రి సూపరి ంటెండెంట్ డా. ఎన్. రవికుమార్ "మేజర్ న్యూస్"కు తెలిపారు. తమ ఆసుపత్రి వంద రోజు లపాటు తమ వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది కల్సి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా మెరుగైన వైద్య చికిత్సను అందించడం జరిగిందని ఆయన చెప్పారు. ఆ టీచర్ పసి బాబుకు తమ ఆసుపత్రిలోని నియో నేటాలాజీ విభాగం ప్రొఫెసర్,వారి వైద్య బృందం నిపుణులు, సిబ్బంది కల్సి ఏకంగా వంద రోజులపాటు ఆ పసి బాబుకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో, బుధవారం సాయంత్రం ఆ పసిబా బును సంపూర్ణ ఆరోగ్యంతో తమ ఆసుపత్రి నుంచి డిశ్చార్జీ చేయడం జరిగిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవికుమార్ తెలిపారు. తమ ఆసుపత్రి వంద రోజులపాటు తమ వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది కల్సి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా మెరుగైన వైద్య చికిత్సను అందించడం జరిగిందని ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా ఆసుపత్రిలో నియో నేటాలోజీ విభాగంలో వైద్య నిపుణుల కొరత ఉన్నప్పటికి,ఇక్కడి వైద్య నిపుణులు ప్రాణపాయంతో కొట్టుమిట్టాడుతున్న టీచర్‌కు పుట్టిన పసి బాబుకు మెరుగైన వైద చికిత్స అందించడంపట్ల ఆ పసిబాబు తల్లి ఆనందానికి అంతులేకుండా పోయింది. అంతేందుకు ఆ టీచర్ ఏకంగా వంద రోజుల తర్వాత ఆమె కళ్ళనుంచి ఆనంద బాష్పాలు వెల్లువిరిశాయి. తన పసి బాబును డిశ్చార్జీ చేసిన తర్వాత ఆ టీచర్ తల్లి ప్రాణపాయంతో కొట్టుమిట్టాడుతున్న తన పసిబాబుకు పునర్ జన్మను ప్రసాదించడంలో ఎంతో సహకారం అందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎన్. రవికుమార్‌కు, నియో నేటాలోజీ విభాగం ప్రొఫెసర్‌కు,వైద్య నిపుణులకు,డాక్టర్లకు,వైద్య సిబ్బందికి పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు. మొత్తానికి నిలోఫర్ ఆసుపత్రి దశాబ్దాలుగా చిన్న పిల్లలకు పునర్ జన్మను ప్రసాదించే ఆసుపత్రి ఎంతో తెలుగు రాష్ట్రాల్లోనే గాకుండ కర్ణాటక, మహరాష్ట్ర ల్లోకూడ ఎంతో పేరుగాంచింది. ప్రాణపాయ స్థితిలోనున్న ఆ పసిబాబును,ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్ళి సుమారు రూ. 10లక్షలు ఖర్చుచేసి, వైద్య చికిత్స అందించినప్పటికి, ఏలాంటి ఫలితం దక్కలేదు. చివరికి గత్యంతరంలేక, నిరాశ,దుఃఖం లోనున్న పసిబాబు తల్లి చివరి నిమిషంలో నిలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రిలో తన పసిబాబును చేర్పించింది. ఇక్కడి ఆసుపత్రిలో ఆ పసి బాలుడికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా పసిబాబుకు ఇక్కడి వైద్య నిపుణులు వంద రోజులపాటు శ్రమించి, ప్రాణపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్న పసి బాబుకు పునర్ జన్మను ప్రసాదించినందుకు ఆ పసిబాబు తల్లినుంచి వచ్చిన ఆనందోత్సవం అంత ఇంతా కాదు సుమా.... తన బిడ్డకు పునర్ జన్మను ప్రసాదింఇన నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవికుమార్‌కు, ప్రొఫెసర్‌కు,వైద్య నిపుణులకు, డాక్టర్లకు,సిబ్బందికి తాను ఎంతో రుణపడి ఉన్నానని ఆమె డిశ్చార్జీ అయిన తర్వాత తన అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. శభాష్ .... నిలోఫర్ ఆసుపత్రి డాక్టర్లు.....రాష్ట్ర ప్రభుత్వం నిలోఫర్ ఆసుపత్రిలో ఇంకా ఏమైన సమస్యలు ఉంటే,వాటిని సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవల్సిన అవసరం ఎంతో ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తోందో ఏదురుచూడాలి.



## మా కాలనీకి రండి

### పంజాగుట్ట ట్రాఫిక్ ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన మధురానగర్ సంక్షేమ సమితి నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: పంజాగుట్ట ట్రాఫిక్ ఏసీపీ (వెస్ట్‌జోన్) కట్టా హరిప్రసాద్‌ను మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు మధురానగర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు, కాలనీ రోడ్లపై అక్రమ పార్కింగ్ విషయాలను ఏసీపీకి వివరించారు. ఈ పరిస్థితుల దృష్ట్యా ఓసారి తమ కాలనీని సందర్శించాలని సంక్షేమ సమితి నేతలు కోరారు. దీనికి ఏసీపీ హరిప్రసాద్ త్వరలోనే కాలనీకి వచ్చి ట్రాఫిక్ ఇక్కట్లను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఏసీపీని కలిసిన వారిలో మధురానగర్ సంక్షేమ సమితి అధ్యక్షులు ఎం.ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావుతో పాటు సభ్యులు రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

## నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని శంభీపూర్ క్రిష్ణ ఆకాంక్షించారు. మెదక్ నియోజకవర్గం కౌడిపల్లి మండలం తునికిలోనే శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అల్పాహారం వితరణ




నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి మమత హాస్పిటల్ ప్రాంగణంలో బుధవారం ఆర్య వైశ్య తూములూరి అనిల్ కుమార్ గుప్తా, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అల్పాహారం వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎంసి 16వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అగం పాండు ముదిరాజ్ విచ్చేసి వాసవీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆల్పాహారం వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిటి సభ్యులు తూములూరి అనిల్ కుమార్ గుప్తా, గొండెలా శ్రీనివాస్, యమసాని ఆంజనేయులు, నేతి నారాయణ, తడకమళ్ల ఆంజనేయులు, జైన రామచంద్ర, ఈగ రాజేశ్వర రావు, మహదేవ్, విశ్వనాథం పాల్గొని ఆల్పాహారం 200 మందికి పంపిణీ చేశారు. వాసవి మాత దయ వల్ల 3వ నెల విజయవంతంగా పూర్తయిందని, ప్రతి సభ్యుడు ప్రతి నెల అమావాస్యకి ఈ విదంగా అమావాస్య దానం చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

# పాఠశాల స్థాయి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో చిత్రలేఖన పోటీ : ఈ పి డి సి అధ్యక్షులు. రంగయ్య



హైదరాబాద్/మేజర్ న్యూస్ : ప్రకృతి పరిరక్షణలో నేను సైతం" విద్యార్థులకు ఆన్లైన్ చిత్రలేఖనం పోటీ. విద్యార్థులకు ఈపీడీసీ పిలుపు. పర్యావరణ సమతుల్యతలో కీలకమైన- ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని 10వ తరగతి లోపు, విద్యార్థిని విద్యార్థులకు "ప్రకృతి - పర్యావరణం" అనే అంశంపై 'పర్యావరణ పరిరక్షణలో నేను సైతం%-% పేరుతో ఆన్లైన్ చిత్రలేఖన పోటీ నిర్వహించనున్నట్లు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్. డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య బుధవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. ఈ నేచర్ పెయింటింగ్ కాంపిటేషన్ లో 13 ఏళ్ళ లోపు వారు జూనియర్ గా , 17 ఏళ్ళ లోపు సీనియర్లుగా, మొత్తం 2విభాగాల్లో పోటీ జరుగుతోందన్నారు. తొలి బహుమతి 5,000/- రెండు, మూడు బహుమతులుగా 3,000/- , 2000/- ఇవ్వబడుతుందని, మరో 20మంది విజేతలకు వెయ్యి రూపాయల కన్సోలేషన్ ప్రైజ్, గ్రీన్ సోల్జర్ అవార్డు, సర్టిఫికెట్ అందజేయబడుతుందన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి తాను గీసిన చిత్రం, వారి ఫోటోతో కూడిన పార్టిసిపేషన్ సర్టిఫికెట్, 24 గంటల్లో ఆన్లైన్ లో పంపబడుతుంద, సమాజంలో పర్యావరణ అవగాహన, పరిరక్షణ పెంచడంలో భాగంగా కౌన్సిల్ ఈ పెయింటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని రంగయ్య పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు తమ కుటుంబ సభ్యుల సహకారంతో చిత్రాన్ని గీసి ఆన్లైన్ లో పంపించాల్సి ఉంటుందని,చిత్రంతో పాటు పూర్తి చిరునామా, విద్యార్థి పాస్ పోర్ట్ ఫొటో కూడా ఆన్లైన్ లో పంపాలని, విజేతలను మార్చి 3 -ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ప్రకటించి, మార్చి 22 న ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో బహుమతి ప్రదానం చేయబడుతుంద న్నారు. మరిన్ని పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య తెలిపారు.

# గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి



## మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ

హైదరాబాద్/మేజర్ న్యూస్ : ప్రజల మనిషి తెలంగాణా ఉద్యమ గొంతుక, అణగారిన ప్రజల కోసం తన వ్యక్తి గత జీతం జీవితాన్ని వదిలేసిన గద్దర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన, కేంద్ర మంత్రి బండి సంజయ్ గద్దర్ పద్మశ్రీ అవార్డు విషయం లో చేసిన మనువాద వ్యాఖ్యలపైన బీజేపీ పార్టీ, సంజయ్ తెలంగాణా ప్రజలకే కాకుండా, దేశ ప్రజల కు బేషరత్ గా క్షమాపణ చెప్పాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం సైఫాబాద్ లొ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గద్దర్ విప్లవ సంస్థ లో పనిచేసి నప్పుడు, అయన అనేక పాటలు రాసి పాడారు తప్ప, బీజేపీ,ఆర్ ఎస్ ఎస్ నాయకులను చంపే అవకాశం లేదన్నారు. ఆ సంస్థ నుండి బయట కు వొచ్చి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటం కొనసాగించారని గుర్తు చేశారు. తెలంగాణా అనే పదం ప్రభుత్వానికి నచ్చని సమయంలో తెలంగాణా ఆస్తిత్వం పై అయన పాటలు పాడి, ఆడి తెలంగాణా ప్రజలకు జరుతున్న అన్యాయాన్ని పండితుల నుండి పామరుల వరకు తీసుకు వెళ్లిన ప్రజల మనిషి ప్రజాయుద్ధ నౌక గా ప్రజల చేత గౌరవం పొందిన గద్దర్ పైన, సంజయ్ మాట్లాడం అత్యంత దుర్మార్గం. గద్దర్ కాపాడిన అనేక మంది మాజీ విప్లవ కారులు, కళా కారులు గద్దర్ కు జరిగిన అవమానం విషయం లొ మేధావులు, కవులు స్పందించక పోవడం శోచనీయమన్నారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 29) : సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని నోముల గ్రామానికి చెందిన చిమనమోని రాణికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన రూ.40వేలు విలువ గల చెక్కును బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామశాఖ అధ్యక్షుడు పాశం వెంకటేష్ గౌడ్‌తో కలిసి చెక్కును అందజేశారు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL, SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR
O.S. No. 771 of 2024

Between:
1) B. Vamshidhar Reddy, S/o. Late B. Ranga Reddy, Aged about 29 years, Occ: Employee, 2) Sama Shubha Sri (4) B. Shubhasri, D/o. Sama Sudershan Reddy, Aged about 28 years, Occ: Student, Both are R/o. H. No. 5-4-386, Kamala Nagar, Vanasthalipuram, Hyderabad. ...Plaintiffs
And
1) The Tahsildar, Hayathnagar Mandal, At. Hayathnagar, Ranga Reddy District
2) All concerned ... Defendants
To
All concerned ... Defendant No. 2

Take notice that the above-named Plaintiffs have filed the above suit against the defendants for declaration to declare them as the legal heirs and successors of Late Bokka Ramya who died on 15-06-1996 and Late Bokka Ranga Reddy who died on 13-09-2002, in respect of suit schedule property and the said case is posted on 04-02-2025 at 10.30 A.M. for appearance. If anybody having any objection in any manner may appear before the above said court on the said date and time mentioned above failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that Plot Nos. 214 and 226 admeasuring 320 Sq. yds or 267.52 Sq. Mtrs., in Sy.No.70, Situated at Sahebnagar Kalan Village, Hayathnagar Mandal, R.R.District and bounded by: North : Plot NO. 225 and 215 South: Plot No. 227 and 213 East: 30' Wide Road West: 30' Wide Road

//BY ORDER OF THE COURT//
B. BACHI REDDY, ADVOCATE
M.No.9848037172

PUBLIC NOTICE

On the instructions of my client this PUBLIC NOTICE is issued.

This Public Notice is issued on behalf of my client Smt Desineni Nagamani W/o D. Gopal Naidu, age: 6 4 years, R/o H.No. 25-480/5, Gaddamvari Palli Chittor and ( Presently Residing in WARSAW POLAND), was the absolute owner and possessor of all that Plot No. 455 , admeasuring 300 Sq. yards or 250.08 Sq. mts in Sy.Nos 289, 290 , 291 and 292(part) situated at Rampally village, Keesara Mandal Medchal-Malkajgiri District having purchased from lawful vendor vide document no. 8631 of 84 dated 03 /12/84, bounded by: North:Plot no.454 South: Plot No. 456 , East Plot No. 434 West: 25'0 wide road.

That the general public hereby informed that I had given the Special General Power of Attorney in favour of Mr. Maya Sri Krishna Prasad S/o Venkaiah R/o Kazipet Warangal to deal,with the schedule of property and to sale, in favour of prospective purchaser and mortagage, and to protect from the third parties and land grabbers All the acts and deeds done by the Attorney are deemed to have been done by the Principal and as such acts done by the Attorney are deemed to have been ratified by the Principal. Expect the above person i.e Maya Sri Krishna Prasad no other such person are entitle to deal with the sale transaction

E. SHRAVAN KUMAR, Advocate
Off: H.No. 28-119, Neredmet,
R.K.Puram Post, Sec'bad-56

# మానవ హక్కులు, ప్రజాస్వా మ్యం, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్న సుప్రీం కోర్ట్. హైదరాబాద్‌లో సుప్రీంకోర్ట్ బెంచ్ ఏర్పాటు అవసరం : పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు



హైదరాబాద్ / మేజర్ న్యూస్: ప్రజాసామ్యం, మానవ హక్కులు, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ,సామాన్యులకూ న్యాయం దొరికేలా తన విస్తృత అధికారాలతో పరిరక్షిస్తున్న సుప్రీం కోర్ట్ ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, భారత జాతీయ లోక్ దళ్ హర్షం వ్యక్తం చేసింది. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లొ, ఆ పార్టీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర, అధ్యక్షులు పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు మాట్లాడుతూ 1950.జనవరి 28న భారత దేశ అత్యున్నత న్యాయస్థానం ఏర్పడిందని, నేటికీ 75సంవత్సరాలు పూర్తి అయి 76వత్సరాలకు పరుగులు తీస్తోందని గుర్తు చేశారు. ఏర్పడిన నాటినుండి ప్రజాప్రయోజలాలే లక్ష్యంగా సుప్రీం కోర్ట్ ముందుకు వేలుతోందని పుల్లూరు పేర్కొన్నారు.డా. బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందించిన విశేష అధికారాల కారణంగా భారత శాసన, కార్య నిర్వాహ విభాగాలు, సుప్రీం కోర్ట్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి వీలు లేకుండా పోయిందని, దీనిద్వారా దేశం లోని ప్రతి పౌరునికి న్యాయం లభిస్తోందన్నారు.నాడు ప్రధాన న్యాయమూర్తి తో పాటు 8మంది తో ఏర్పడ్డ సుప్రీం కోర్ట్, నేడు, ప్రధాన న్యాయ మూర్తి, 33మంది న్యాయ మూర్తు లకు పెరిగి దేశ వ్యాప్తంగా సేవలనదిస్తోందని, పెరిగిన కేసుల కారంగా న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలిసిన అవసరం ఉందని,గణా%శీ% కాల ప్రకారం 82,922. కేసులు సుప్రీం కోర్ట్ లొ పెండింగులో ఉండగా, అందులో, 64,687 సివిల్ కేసులు. 18,235 క్రిమినల్ కేసులు ఉన్నాయని పుల్లూరు అన్నారు. కాలానుగుణంగా పెరుగు తున్న కేసులు దృశ్యా సుప్రీం కోర్ట్ బెంచ్ లను ఆయా రాష్ట్రాల్లో ఏర్పాటు చేసుకోవొచని డా. బి ఆర్ అంబేద్కర్, అధికరణ 130ద్వారా పేర్కొన్నారని పుల్లూరు గుర్తు చేశారు. దక్షిణ భారత దేశంలో అన్నీ రాష్ట్రాలకు చేరువలో ఉన్న హైదరాబాద్ లొ సుప్రీం కోర్ట్ బెంచ్ ఏర్పాటు అత్యవసర మన్నారు.

# నేదునూర్ మోడల్ స్కూల్ కళాశాలలో విజయోత్సవం



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 29): వావ్ ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్ షిప్ లో రాష్ట్రంలోనే నేదునూర్ మోడల్ స్కూల్ కళాశాల కు ద్వితీయ బహుమతిని పొందడంతో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు మంగళవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రదానం చేయడంతోఈ ఆనందాన్ని విద్యార్థులంతా బుధవారం ఉదయం పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహంగా జరుపుకున్నారు.వ్యక్తిగత విభాగంలో రాష్ట్రంలోనే ప్రథమ బహుమతి పొందిన ఆనేగౌని దిలీప్ కుమార్ కు అభినందనలు తెలిపారు.ఈ స్ఫూర్తి తో వచ్చే సంవత్సరం రెట్టింపు ఉత్సాహంతో పాల్గొనాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ఇంటి పరిసరాలలో కూడా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.కాలుష్యరహితంగా మార్చాలని,భూతాపాన్నీ తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజం అందించడం కోసం మనమందరం ఇప్పటి నుండి కృషి చేయాలని ప్రిన్సిపల్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస చారి ,కుముదిని ,పరమేశ్ రమణ, వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రకటన

**తెలంగాణ ఎన్.జి.ఓ.ల మ్యూచువల్ ఎయిడెడ్ సహకార గృహ నిర్మాణ సంఘము**

రి.నెం. **AMC/HYD(U)/2003(33)HSG/MACS/2022-23**, ఇ.నెం.21, బ్యాచ్‌లర్స్ క్వార్టర్స్, యం.జె. మార్కెట్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్ యొక్క సభ్యులందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ముగ్గురు (3) బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఎన్నిక తేది: 14-02-2025 నాడు ఈ దిగువ తెలిపిన చిరునామ వద్ద నిర్వహించబడుతుంది.

ఎన్నికల కార్యక్రమం

| తేది | సమయం | కార్యక్రమం | ప్రదేశము |
|---|---|---|---|
| 04-02-2025<br>05-02-2025 | ఉ. 11:00 గం॥ నుండి<br>సా. 3:00 గం॥ వరకు | నామినేషన్లు స్వీకరణ | తెలంగాణ ఎన్.జి.ఓ.ల గృహ నిర్మాణ సంఘం గచ్చిబౌలి హైదరాబాద్ నందు |
| 06-02-2025 | ఉ. 11:00 గం॥ నుండి<br>సా. 3:00 గం॥ వరకు | నామినేషన్ల పరిశీలన | |
| | సా. 3:00 గం॥ నుండి | నామినేషన్ల తుది అభ్యర్థుల పట్టిక ప్రచురించుట | |
| 07-02-2025 | ఉ. 11:00 గం॥ నుండి<br>సా. 5:00 గం॥ వరకు | నామినేషన్ల ఉపసంహారణ మరియు తుది అభ్యర్థుల పట్టిక ప్రచురించుట | |
| 14-02-2025 | ఉ. 9:00 గం॥ నుండి<br>సా. 3:00 గం॥ వరకు | పోలింగ్ | |
| | సా. 3:30 గం॥ నుండి | ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల ప్రకటన | |

గమనిక:-
1. నామినేషన్ ఫారములను ఎలక్షన్ ఆఫీసర్ వారి నుండి 04-02-2025 & 05-02-2025 నాడు వరకు వ్రాత పూర్వక అభ్యర్థనపై ఉ. 11:00 గం॥ నుండి మ. 3:00 గం॥ వరకు తెలంగాణ ఎన్.జి.ఓ.ల గృహ నిర్మాణ సంఘం గచ్చిబౌలి హైదరాబాద్ నుండి పొందవచ్చును.
2. నామినేషన్ ఫారలను అభ్యర్థులు నిర్ణీత ఫారం (ఫారం-××) లో భర్తి చేసి దిగువ తెలిపిన ప్రకారం నామినేషన్ ఫీజుతో సహా పైన తెలిపిన కార్యక్రమం ప్రకారం నామినేషన్ కొరకు నిర్ణయించిన తేదిన ఎన్నికల అధికారికి స్వయంగా లేదా అతని ప్రపోజర్స్ ద్వారా దాఖలు చేయాలి.
   SC Rs. 500/-, ST Rs. 500/-, BC Rs. 750/-, OC Rs. 1000/-
3. ప్రతి నామినేషన్ పేపరు అభ్యర్థి చేత, ఎన్నికల అధికారిచే ప్రచురించబడి మరియు ఓటు చేయడానికి అర్హుడైన సభ్యుల జాబితాలో పేరు కలిగిన ప్రపోజర్స్‌చే సంతకము చేయబడి దాఖలు చేయాలి.

మరిన్ని వివరాల కొరకు ఎన్నికల అధికారిని సంప్రదించగలరు.

ప్రదేశం : హైదరాబాద్
తేది : 29-01-2025

సం./-
ఎలక్షన్ ఆఫీసర్

NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.SENIOR CIVIL JUDGE - CUM - II. ADDL. CHIEF JUDICIAL MAGISTRATE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.S. No. 650 OF 2024

Between:
Mr.Konduri Mahesh Represented by his GPA holder Mr.Konduru Laxmi Prasad .... PLAINTIFF
And
1.The Tahsildar (MRO), Saroornagar Mandal, Hyderabad Telangana - 500035
2.All Concerned. .... DEFENDANTS
To:
All Concerned. ... Defendant No.2

Please take notice that the Plaintiffs above named filed the above suit for Declaration, to declare the Plaintiff herein,as the sole and surviving legal heir of his deceased parents Mr.Konduri. Lingaiah expired on 17.05.2019, and Smt. K. Alivelamma also expired on 29.12.2018 respectively, who is the sole and absolute owner given below

SCHEDULE OF PROPERTY :

All that piece of parcel of the land of Flat bearing Number 203, on second floor House No.7-2-6/DG/10/203 in "SRI SAI JAGTAP TOWERS" having plinth area of 925 sq.ft (including common areas and car parking), together with undivided admeasuring area 23sq.yrds, equivalent to 19.23sq.Mtrs, out of Plot Nos.9 and 10, each plot admeasuring 300 sq.yrds total admeasuring 600 sq.yards or 501.66Sq.mtrs, in Sy.No.s 52/1, 52/2, 53/1, 53/2, 54 and 55, situated at Ward No.7, Block No.2, DurgaNagar Colony, Bairamalguda Village, Saroornagar Mandal, Ranga Reddy District and bounded as follows:Boundaries of the Entire Land, North: 24' Wide Road,South: Plot Nos.23 and 24,East: 40' Wide Road,West: Plot No.11,Boundaries of the Flat No.203,North: Corridor,South: Open to Sky,East: Open to Sky,West: Open to Sky and Flat No.204 As such the case is posted on 12.02.2025., If any person/s claiming to be the legal heirs or successors of the above deceased persons, may appear before the above said court on the said date at 10.30 a.m. and submit your contentions with documentary evidence, failing which, the matter will be heard and decided exparte.

(By order of the Court)
Place: Hyderabad
Dated: 29.01.2024
Cherukuri Brahma Krishna, ADVOCATE
O/a: Icon Towers, Sai Pruthvi Enclave, Kondapur, Telangana - 084 9885895745 / 9949983222. Counsels for Plaintiff

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.
O.S.NO. 58OF 2025.

Between:
Talluri Varalaxmi & others ... Plaintiffs
AND
The Tahsildar, Hayathnagar Mandal, Ranga Reddy District and another ... Defendants
To,
All Concerned ... Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the legal heirs of deceased Talluri Sri Krishnam Achari who died on 26-03-2010.The above suit is posted to 21.02.2025. You are hereby summoned to appear before the Hon'ble Court on 21.02.2025, at about 10.30 A.M. either in person or through an Advocate,failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of House bearing Municipal Door No.4-4-85, admeasuring 115 Sq.Yards or equivalent to 96.15 Sq.Metres, having a plinth area of 450 Sq.Fts of RCC roofing in GRAMAKANTAM, situated at Bagh Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, erstwhile under L.B.Nagar Municipality, presently under Hayathnagar Circle, GHMC and bounded by:- NORTH : House of Vemula Bikshapathi, SOUTH : 15' Wide Road, EAST: House of Tirumala Shankar Goud WEST : House of Vemula Yadaiah.

(BY ORDER OF THE COURT)
Hayathnagar.
Dt: 29.01.2025
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

# వీఎన్ఆర్ విజేఐఈటీలో ప్రపంచ వాహన దినోత్సవ వేడుకలు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రపంచ వాహన దినోత్సవం సందర్భంగా ప్రగతినగర్లోని ఎవిఎస్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో బుధవారం ఆటో హెరిటేజ్ ఫెస్ట్ 2025 పేరిట కార్యక్రమాలు జరిగాయి. 1886లో ఇదే రోజున ప్రపంచంలో మొట్టమొదటి కారు కోసం కార్ల్ బెంజ్ అన్న వ్యక్తి పేటెంట్ సాధించిన గుర్తుగా ఏటా జరిగే ఈ కార్యక్రమం తొలిసారిగా కళాశాలలోని ఆటోమొబైల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతోండగా తేజస్వి గ్రీన్ ఎనర్జీ సంస్థ వ్యవస్థపాక సంచాలకులు జతిల్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జతిల్ శర్మ తన గతానుభవాలను పంచుకుంటూ జపాన్, యూఎస్ఎ వంటి దేశాలు సాధిస్తున్న విజయాలు మనకూ మార్గదర్శకం కావాలని, భారతప్రభుత్వం కాంక్షిస్తున్న భరణీయ అభివృాఎద్ధి లక్ష్యసాధన కోసం వాహనతయారీ రంగం సిద్ధపడాలని పిలువునిచ్చారు. మారుతున్న సాంకేతికతకు, పర్యావరణహిత పద్ధతులకు అనుగుణంగా విద్యార్థులు కూడా తమ నైపుణ్యాలను సానబెట్టుకోవాలని చెబుతూ కృాఎత్రిమమేధ, బిగ్ డేటా, ఐఓటీ వంటి సాంకేతికల ద్వారా వాహనాలకు రానున్న ఇబ్బందులను ముందే గ్రహించి ఖర్చు, శ్రమ, అభద్రత నివారించవచ్చని, కృాఎత్రిమ మేధ సహాయంతో వ్యక్తిగత ఇష్టాల మేరకు వాహనంలోని ఉష్ణోగ్రత, సీట్ల స్థితి వంటివి వాటికవే మారే లాగా వాహనదారులకు, ప్రయాణీకులకు అనుకూలతలను కలిగించవచ్చని సూచించారు. ఎలెక్ట్రిక్ వాహనాల వలన ఛార్జింగ్ సదుపాయాలు వంటి విషయాల్లో ఇబ్బందులున్నా కానీ అవసరాలకు తగ్గట్టుగా సమగ్రవ్యవస్థ సిద్ధమవుతూనే ఉందని, హైదరాబాదులో ప్రతి అర కిలోమీటరుకి ఛార్జింగ్



సదుపాయముందని తమ సంస్థ వెలువరించిన యాప్ ద్వారా తెలుస్తుందని వివరించారు. విజ్ఞానజ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఒకప్పుడు పెద్దగా అభివృాఎద్ధి చెందని వాహనరంగం నేడు టివిఎస్, మహీంద్ర వంటి పరిశ్రమల ద్వారా ప్రపంచంలో వివిధ దేశాలకు వాహనాలను, విడిభాగాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుందని, హ్యుందాయ్ వంటి సంస్థలు భారతదేశంలో విద్యుత్ వాహనాల తయారీ పరిశ్రమను నెలకొల్పాలని ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఎఐసిటిఇ కూడా ఆధునిక కాలానుగుణంగా కోర్సు పేరును మారిస్తే విద్యార్థులకు ఆకర్షణీయంగానూ ఉంటుదని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులు కూడా నవకల్పనల ద్వారా కొత్త మార్పులకు నాంది పలకడానికి ఆటోమొబైల్ ఇంజినీరింగ్ రంగంలో విస్తృాఎతమైన అవకాశాలున్నాయని ఉద్బోధించారు. కొన్ని దశాబ్దాల పాటు ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశంగా ఉండనున్న భారతదేశంలో వాహనరంగం స్థిరంగా ఎదుగుతున్నదని, 1000 మంది జనాభాకి సగటున 38 వాహనాలు మాత్రమే ఉన్నందున ఎన్నో అవకాశాలు విద్యార్థులకున్నాయని కళాశాలలోని ఆటోమొబైల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య డా.షైక్ అమ్జద్ తెలిపారు. ఆటోమొబైల్ ఇంజినీరింగ్ విద్యార్థులు కృాఎత్రిమమేధను కూడా నేర్చుకుంటే తమ రంగంలో మరింతగా రాణించగలరని కళాశాల ప్రధానాధ్యాపకులు ఆచార్య డా. సి.డి. నాయుడు సూచించారు. వాహనల్లో సగానికి పైగా విడిభాగాలు ఎలెక్ట్రానిక్స్, ఎలెక్ట్రికల్ రంగానికి చెందినవని ప్రస్తావిస్తూ వాహనాల పై సైబర్ దాడులు కూడా జరిగే అవకాశాలు కూడా ఉన్నందున ఆయా రంగాల్లోని అభివృాఎద్ధి పోకడలను విద్యార్థులు తెలుసుకోవాలని, కర్బన ఉద్గారాలను తగ్గించే విధంగా ఆటోమొబైల్ ఇంజినీర్లు సామాజిక ఆకాంక్షలు, పరిమితులకు అనుగుణంగా లక్ష్యాలను సాధించాలని కళాశాల సంచాలకులు ఆచార్య డా.బి. చెన్నకేశవరావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్విజ్, వక్తృాఎత్వం, బ్లాగ్ రచన, చిత్రలేఖనం, పోస్టర్ ప్రదర్శనల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

# కృత్రిమ మేధను అందిపుచ్చుకోవాల్సిందే

### పరిశోధనాంశాలను వెల్లడించిన, బ్రిటన్ షెఫీల్డ్ విశ్వవిద్యాలయం అధ్యాపకురాలు డాక్టర్ ప్రీతి రఘునాథ్



హైదరాబాద్. మేజర్‌న్యూస్ : అధునాతన పరిజ్ఞానాలైన కృాఎత్రిమమేధ (ఏఐ), ఆర్టిఫీషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ)లను భారతీయులు కూడా అందివుచ్చుకోవాలని, అత్యంత ఖర్చు, వ్యయప్రయాసలతో కూడినదైనా దానిని వదులుకోకూడదని బ్రిటన్, షెఫీల్డ్ విశ్వవిద్యాలయం లోని డిజిటల్ మీడియా అధ్యాపకురాలు డాక్టర్ ప్రీతి రఘునాథ్ అభిప్రాయపడ్డారు. తెలంగాణలో కృాఎత్రిమ మేధ విధానాలు, మౌలిక సదుపాయాలు, అభ్యాసాలు: ప్రారంభ ముద్రలు అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లో బుధవారం ఆమె పలు అంతర్దృాఎష్టుల ను పంచుకు న్నారు. రాజకీయ శాస్త్ర విభాగం ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘునాథ్ తన పైలట్ పరిశోధన అధ్యయనం ప్రారంభ ఫలితాలను సదస్యులకు వివరించారు. ముఖ్యంగా, నిజామాబాద్, హైదరాబాద్ నుంచి రెండు కీలక కేస్ స్టడీలను ఆమె ప్రముఖంగా ప్రస్తావిస్తూ, తెలంగాణలో కృాఎత్రిమ మేధ యొక్క సంక్లిష్ట దృాఎశ్యాన్ని ఆవిష్కరించారు. ఈ స్థానిక ఉదాహరణలను జాతీయ, అంతర్జాతీయ ఏఐ అభివృద్ధి యొక్క విస్తృత చట్రాలలో పరిశీలిం చారు. వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న ఈ రంగం లో తెలంగాణ పథం యొక్క క్లిష్టమైన విశ్లేషణలను డాక్టర్ రఘునాథ్ అందించారు. జీవనోపాధి, అభివృాఎద్ధి మధ్య సంక్లిష్ట పరస్పర చర్య, సామాజిక -పర్యావరణ పరిగణనలు, దక్షిణ అర్ధగోళంలో (గ్లోబల్ సౌత్) అభివృాఎద్ధి చెందుతున్న దేశాల యొక్క చిక్కులను వివరించారు. ఆర్థిక వృాఎద్ధి, స్థిరమైన అభివృాఎద్ధి మధ్య సమతుల్యత, ఏఐ ప్రపంచ కథనంలో స్థానిక సందర్భాలను గుర్తించడం యొక్క ప్రాముఖ్యతలను ప్రస్తావించారు. చారిత్రక వ్యాపారం-సాంకేతిక కథనాలను గుర్తించడం, యూరో-అమెరికన్ దృాఎక్కోణాలను దాటి వెళ్లడం, సాంకేతిక వురోగతి లో ప్రత్యక్ష అనుభవాలను అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తొలుత, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ అతిథిని ఆహ్వానించి, విద్యార్థులకు పరిచయం చేశారు. కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ జి.అశోక్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమెల్సీ శంభీపూర్ రాజు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతినిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడతామని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూవుతామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించాలన సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృాఎషి చేస్తానని తెలిపారు. అదే విధంగా పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. అనంతరం టి-మీడియా వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.



# 'సామాజిక న్యాయసాధన' అమలు చేయాలి -మేకపోతుల నరేందర్‌గౌడ్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన సామాజిక న్యాయసాధన తీర్మానాలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ కోరారు. టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్ గౌడ్ కు ఈమేరకు ఆయన ఓ వినతిపత్రాన్ని అందించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలడిమాండ్‌చేసారు. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీల్లో బీసీ అభ్యర్థులకు సీట్లు ఇవ్వాలని కోరారు.బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్స్, ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. అన్ని అభివృద్ధిపనుల కాంట్రాక్టులో బీసీలకు పెద్దపీఠ వేయాలని మేకపోతుల నరేందర్‌గౌడ్ సూచించారు.బిక్షపతి గౌడ్, శ్రీహరిగౌడ్, సత్యంనేత,రాకేష్ యాదవ్, సలీం, లక్ష్మీప్రసన్న తదితరులు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ త్రైమాసిక ఫలితాలలో మంచి పనితీరు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మి ది నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించింది.చైర్మన్ శ్రీ దినేష్ పాటిదార్, కంపెనీ యొక్క సాధించిన విజయాలపై మాట్లాడుతూ, మా కంపెనీ గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ను సాధించటం మా బలమైన, ప్రేరేపిత బృాఎందానికి ప్రతిఫలంగా ఉంది. ఈ సర్టిఫికేషన్, మా స్థిరమైన వృాఎద్ధికి ముఖ్య కారణం అని పేర్కొన్నారు.ఆర్డర్ ఇన్ఫ్లో పెరిగింది, 31 డిసెంబర్ 2024 నాటికి దాదావు రూ. 20,700 మిలియన్ల ఆర్డర్లు ఉన్నాయని కంపెనీ తెలిపింది. ముఖ్యంగా, మహారాష్ట్రలోని మాగెల్ త్యాలా సౌర్ క్రుషి పంప్ పథకం కింద రూ. 7,543 మిలియన్ల విలువైన 25,000 పంపుల ఆర్డర్ను పొందింది.

ప్రభుత్వ వునరుత్పాదక ఇంధన కార్యక్రమాలు మరియు ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కొత్త వ్యాపార అవకాశాలు, ఎస్.పి.ఐ.ఎల్ యొక్క వృాఎద్ధికి దోహదపడతాయని కంపెనీ నమ్మకంగా ఉంది. త్రైమాసిక ఎగుమతులు 58% పెరిగి రూ. 3,119 మిలియన్లను చేరుకున్నాయి.

# సుమితారావు అల్లూరికి అభినందన



ఆర్కిడ్స్ ఇంటర్నేషినల్ స్కూల్ కాప్రా మూడవ వార్షికోత్సవం వేడుకలు రవీంద్రభారతిలో ఘనంగాజరిగాయి.స్కూల్ జోనల్ బిజినెస్ హెడ్ ఎన్.రవినాయక్, ప్రిన్సిపాల్ సుమితా రావు అల్లూరి, స్కూల్ మేనేజర్ డి.రాంగోపాల్ అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఎన్.రామిరెడ్డి, ఐఏఎస్ అధికారి గౌతమి పాల్గొని బాలలను, పాఠశాల ఫ్యాకల్టీని అభినందించారు.స్పెక్ట్రం ఆఫ్ ఇండియా శీర్షికన జరిగిన ఈ వేడుకలో బాలలు దేశంలోని వివిధ రాష్ట్రాల సాంస్కృతిక వైభవాన్ని తమ నృత్యాలతో, సాంస్కృతిక అంశాలతో వివరించారు.సుమితారావు అల్లూరిని అతిథులు అభినందించారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

# సమస్యలపై పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీకి వినతిపత్రం అందజేసిన అడ్డగుట్ట కాలనీ వాసులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ త్వరలోనే అడ్డగుట్ట కాలనీ లో పర్యటిస్తానని అన్నారు. అడ్డగుట్ట కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని అన్నారు. అదేవిధంగా అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని అన్నారు. డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట కాలనీ వాసులు సుబ్బారావు, సత్యనారాయణ రాజు, వేణు మనోహార్ రెడ్డి, శివాజీ బాబు, రంగరాజు, వేణు గోపాల్, శ్రీనివాస్ రాజు, ఉమపతి, వెంకటేశ్వరరావు, పరమేశ్వర్, విశ్వనాథ్ రాజు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక్ నగర్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: శ్రామిక్ నగర్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం మౌలాలి డివిజన్ పరిధి లోని శ్రామికఋ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను తన కార్యా లయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. నూతనం గా ఏర్పాటు చేసిన శ్రామిక్ నగర్ కాలనీ ముఖద్వారం ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న సుమారు 1800 గజాల స్థలంలో పెద్ద పెద్ద రాళ్లు, రప్పలు ఉన్నాయని వాటిని తొలగించి, కాలనీకి ఉపయోగ పడే విధంగా పార్క్ తో పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు, ఎమ్మెల్యేను కోరారు.దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో మాట్లాడారు. పార్క్ అభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మోనార్ భాగ్యానంద్ రావు, శ్రామిక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు గౌస్, అబ్దుల్ హమీద్, హేమంత్, కొంతం శ్రీనివాసరావు, మహమ్మద్ ఇస్మాయిల్, అబ్దుల్ రహమాన్, కరీం తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. కాలనీలలో వేస్తున్న రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగకుండా నిర్మాణ పనులు చేయాలన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను కార్పోరేటర్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిలో భాగంగా దశల వారిగా అన్ని కాలనీలలో మౌళిక సదుపాయలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఏఈ రాజ్‌కుమార్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శరత్‌కుమార్ పాల్గొన్నారు.

# ఆనంద్ బాబుగౌడ్‌కు..అభినందనల వెల్లువ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బోయినపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన రాగిరు ఆనంద్ బాబుగౌడ్ ని బుధవారం కాంగ్రెస్ పార్టీ వినాయక్ నగర్ డివిజన్ నాయ కులు పిట్టల నాగరాజు ఆధ్వర్యంలోమర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించి, హార్ధిక శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పిట్టల నాగ రాజు మాట్లాడుతూ..బోయినపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఆనంద్ బాబు గౌడ్ నియ మితులు కావడం తమకు ఎంతో సంతోషం గా ఉందన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సంద ర్భంగా చైర్మన్, రాగిరు ఆనంద్ బాబు మాట్లా డుతూ... తనకు ఈ పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహకరించిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ సహ కార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, మల్కా జిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానం తనపై ఉంచిన విశ్వాసానికి అను గుణంగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధరణ్ కుమార్,పాండుచారి,బాలాజీ,సాయినరేష్, అంజి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఆర్కిడ్స్ 3వ వార్షికోత్సవం..





ముషీరాబాద్ రవీంద్రభారతి మేజర్ న్యూస్ : చిన్నారుల ఆటా పాట సందడి చేసింది. వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. బుధవారం ఆర్చిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ కాప్రా 3వ వార్షికోత్సవం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ అథ్లెటిక్స్ ఛాంపియన్ ఎన్. ఎన్ రాం రెడ్డి, గౌరవ అతిథిగా ఐఏఎస్ గౌతమి లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి స్పెక్ట్రం ఆఫ్ ఇండియా థీమ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రాబోయే రోబోయుగంలో మన పిల్లలకు సంతోషంగా ఒక మంచి జీవితం ఉండా లంటే ఇవాళ కొన్ని విషయాలను అర్థం చేసుకునే అవసరం ఉందన్నారు. పిల్లలలో ఎమోషనల్ ఇంటెలి జెన్స్, సోషల్ ఇంటెలిజెన్స్, క్రిటికల్ థింకింగ్ సిల్క్ లాంటి నైపుణ్యాలు పెంచాలన్నారు. టెక్నాలజీకి బానిస అవకుండా మనం టెక్నాలజీని అర్ధవంతంగా వాడుకోవడం నేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో జోనల్ బిజినెస్ హెడ్, ఎన్. రవి నాయక్, ప్రిన్సిపాల్ అల్లూరి సుమిత రావు, మేనేజర్ బి. రాం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలాండేశ్వరినగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని అఖిలాం డేశ్వరినగర్ కాలనీ నూతన కమిటి ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా యం. నాగేశ్వర్‌రావు, సలహాదారుగా ఎపిఆర్ విఠల్, అధ్యక్షులుగా వి. సోమేశ్వర్‌రావు, జనరల్ సెక్రటరీగా సిబిఎస్ రాజు, ట్రెజరర్‌గా కెవిఎస్ శేఖర్, వైస్ ప్రసిడెంట్‌గా కె. గణేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి. శారద, కమిటి సభ్యులుగా వి. మీనాక్షి, యండి రఫీ, పివిఎస్ ఆనంద్‌రావు, ఎస్. శ్రీకాంత్, ఎస్ శాంతరాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటి అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు నిరంతరం కాలనీ అభివృద్ధి సంక్షేమం కోసం పని చేస్తామని, అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి కాలనీ సమస్యలను తీసుకువెల్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# టీపీసీసీ అధ్యక్షుని కలిసిన టీజీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల



హైదరాబాద్ / మేజర్ న్యూస్: టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన తెలంగాణ రాష్ట్ర,బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్. ఈ మేరకు అనేక సమస్యల పరిస్కారం కోసం ఆయనకు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ, మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ జాతీయ నాయకులు, పార్లమెంట్ పక్ష నేత, రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, సామాజిక న్యాయ సాధన మేరకు స్థానిక సంస్థల్లో, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మునిసిపాలిటీలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిచాలని,
కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలని,ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్, టీచర్లు ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు టికెట్స్ కేటాయించాలని, వినతి పత్రంలో కోరుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే ఓవర్సీస్ (బీసీ విదేశీ విద్యానిది) పథకం గత ప్రభుత్వం హయాం నుంచి అటకెక్కిందని, తక్షణమే నిధులు విడుదల చెయ్యాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుల కు ఇచ్చిన వినతి పత్రంలో మేకపోతులు కోరారు.బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్, స్కాలర్ షిప్స్ పెండింగ్ బకాయిలు వెంటనే రేలీజ్ చెయ్యాలని, రాష్ట్రంలోనీ ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 42శాతం బీసీ లకు కేటాంచాలని, అనేక సమస్యల పై పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించిన బృందంలో, పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగాని భిక్షపతి గౌడ్, టి బిసిసిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తౌటం సత్యం నేత, మహేష్ ముదిరాజ్ ,రాకేష్ యాదవ్ , అభిషేక్ పటేల్, సలీమ్ పైల్మాన్, లక్ష్మి ప్రసన్న, పాల్గొన్నారు.

## ప్రజలను ఆదుకోవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : పరమేశ్వర్‌రెడ్డి



నాచారం, మేజర్‌న్యూస్ :ప్రజలను ఆదుకొవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని మందముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఉప్పల్ నియోజక వర్గం కాప్రా సర్కిల్ మల్లాపూర్ డివిజన్ నివాసి పి.లక్ష్మి అనారోగ్య సమస్య కారణంగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్‌కుమార్‌ను కోరారు. అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం ఎల్ఓసీ ద్వారా 2,50.000 రూపాయలను మంజూరు చేయించి పత్రాన్ని లక్ష్మి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి అందజేశారు.

# ఏండ్లనాటి రోడ్డు సమస్యకు చెక్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హాయత్నగర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ రోడ్ నం 5 నుండి ఆర్టీసీ సూపర్వైజర్ కాలనీ రోడ్డు మీదుగా జాతీయ రహదారి పైకి సులభంగా వెళ్లేందుకు 2006లో ఏర్పాటు చేసిన రోడ్డును వినాయక్ నగర్ కాలనీ వాసులు శర్మ, 2006లో వివిధ కాలనీలతో కలువుకొని జేఏసీగా ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా గుర్రం బాల్ రెడ్డి, కమిటీ సహకారంతో చేసిన రోడ్డు పనుల వునరుద్ధరణ కోసం పాటుపడగా బుధవారం జిహెచ్ఎంసి డివ్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డితో వివిధ కాలనీ సంక్షేమ సభ్యులు అందరూ కలిసి రోడ్డును వునరుద్ధరణ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 2006లో అప్పుడున్న చీఫ్ సెక్రటరీ, కలెక్టర్, సంబంధిత అధికారులతో విన్నవించుకొని జేఏసీ ఏర్పాటు చేసుకొని భూగర్భ డ్రైనేజ్, రోడ్డు భవిష్యత్తులో అభివృద్ధి చెందే కాలనీలకు ఎంతో ఉపయోగపడుతుందని అధికారుల్ని స్వయంగా ఇక్కడికి రప్పించి ఏర్పాటు చేసిన రోడ్డును నేడు తన చేతుల మీదుగా మళ్లీ వునరుద్ధరణ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఇక్కడికి విచ్చేసిన వారందరికీ, అప్పటి జేఏసీ కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. బొమ్మల గుడి వద్ద నుండి ప్రయాణించే వివిధ కాలనీవాసులు, ప్రధానంగా వినాయక నగర్ కాలనీ, ఆర్టీసీ కాలనీ వాసులందరికీ సులభంగా జాతీయ రహదారి పైకి వెళ్లే విధంగా ఈ రోడ్డు ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రధానంగా ఉన్న కాలనీల డ్రైనేజ్ ట్రంక్ లైన్ ఈ రోడ్డు లైన్ నుండే ఉందని వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో ఎంతోమంది కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని ఆలోచనతో రోడ్డును వునరుద్ధరణ చేయడానికి ఆలోచించి వెలికి తీసి సహకరిస్తున్న వినాయక నగర్ కాలనీ సంక్షేమ సభ్యులకు, ఆర్టీసీ కాలనీ సంక్షేమ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సభ్యులు సీతరామ శర్మ, బాల్ రెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డి, కళ్లెం శంకర్ రెడ్డి,జట్ట మహేష్, కొండల్ రెడ్డి, యాదగిరి, లక్ష్మణ, లక్ష్మయ్య, శ్రీనివాస్, రమణ, ప్రకేష్ రెడ్డి, కృష్ణ, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ సుందరీకరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోనీ ఆంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ సుందరీకరణ చెరువు లోకి ప్రగతి నగర్ డ్రైనేజీ నీరు వల్ల పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించుటకు చేపట్టే పనులను ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ వాకర్స్ తో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ సుందరీకరణ చెరువు లోకి ప్రగతి నగర్ డ్రైనేజీ నీరు వల్ల పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగిస్తామన్నారు. అదేవిధంగా చెరువు వలన దోమల నివారణ కొరకు డ్రోన్ ను తెప్పించి చెరువులో మందు చెల్లించి, ఆయిల్ సీడ్ బాల్స్ ను చెరువులు లో వేసి, ప్రతి రెండు రోజులకు ఒకసారైనా ఫాగింగ్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ



కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని అన్నారు. నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ మారుతీ నగర్‌లో సీసీ కెమెరాల ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: న్యూ మారుతీ నగర్ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరం, అభినందనీయ మని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. బుధవారం న్యూ మారుతీ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసుకు న్న సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..కాలనీలలో నేరాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకో వాల్సిన అవశ్యకతను వివరించారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. మల్కాజిగిరి పట్టణాన్ని నేరరహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్న పోలీసులతో, ప్రజాప్రతినిధులు కాలనీల ప్రజలు పరస్పర సహకారం అందచేసుకుంటూ కలిసి పని చేయాలని ఆమె సూచించారు. ముఖ్యంగా నేరాలు జరిగిన సమయంలో అగంతకుల ఆచూకీ తెలుసు కోవడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలని ఈ సందర్భం గా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మౌలాలి డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. న్యూ మారుతీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ...కాలనీలో ఈ మధ్య నేరాలు తరచుగా జరుగుతుండ టంతో కాలనీ వాసుల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మంచి పనులకు ఎప్పుడు ముందుగా ఉండే కార్పొరేటర్ చేతుల మీదుగా వీటిని ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు భాస్కర్, పవన్, రామకృష్ణ, సాంబశివరావు, మౌలాలి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు : మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రాజీవ్ గృహకల్పలో గత 20 సంవత్సరాల నుండి నివసిస్తున్న పేదల ఇళ్లకు ఇరిగేషన్ అధికారులు స్థానిక ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మార్కింగ్ ఇవ్వడం వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న వెంటనే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లు బుధవారం అక్కడికి వెళ్లి స్థానిక ప్రజలతో కలిసి అక్కడ ఇచ్చిన మార్కింగ్లను పర్యవేక్షించి ఎమ్మెల్యే కేపీ వివేకానందకి సమాచారాన్ని తెలియపరిచారు. అలాగే అక్కడ నివసిస్తున్న ప్రజలకు మీకు అండగా మేముంటామని, మీకు ఎటువంటి నష్టం కలగకుండా చూసే బాధ్యత మాపై ఉందని, మీరు ఎటువంటి భయభ్రాంతులకు గురి కావొద్దని వారికి భరోసా ఇచ్చారు.



# మీ సమస్యకు మా పరిష్కారం

### ప్రజా సమస్యలపై విద్యార్థుల రాజకీయ పార్టీ శంఖారావం..పరిష్కారమే అజెండాగా విద్యార్థుల రాజకీయ పార్టీ వినూత్న కార్యక్రమం



హైదరాబాద్ మేజర్ న్యూస్::ఐఎస్ సదన్ డివిజన్ లోని సింగరేణి కాలనీలో నెలకొన్న పారిశుధ్య సమస్యల పరిష్కారంపై శంఖారావం పూరించింది. విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు యెచ్చు సునిల్ గతంలో కాలనీ వాసులు కు ఇచ్చిన హామీ మేరకు..బుధవారం కాలనిలో సమావేశాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారంకై పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి జిహెచ్ఎంసి డివ్యూటీ కమిషనర్ శైలజ కార్పొరేషన్ ఇంజనీర్లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. యెచ్చు సునిల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల నుంచి పారిశుద్ధ్య సమస్యలు విన్నారు. డ్రైనేజి కాలువల్లో పూడికలు కాలనిలో పేరుకుపోయిన చెత్త చెదారాలను తొలగించి శుభ్రపరచాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సమస్యను పరిష్కరించిన విద్యార్థుల రాజకీయ పార్టీ అధ్యక్షుకుడు సునీల్ అన్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని యాకుత్ పూర్ నియోజకవర్గ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాకత్పురా నియోజకవర్గ ఇన్చార్జ్ నంద్యాల అనిల్ కుమార్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఇజ్జగిరి కమలాకర్ జిహెచ్ఎంసి ప్రెసిడెంట్ భాగవతుల మహేష్ జిహెచ్ఎంసి సెక్రటరీ అనిల్ గోకికార్ వగ్గు వినయ్, అఖిల్ కదారి నాయకులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డివ్యూటీ కమిషనర్ ను సన్మానించారు...

## శ్రీ వాసవి మాత పట్ల ఏపీ ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వైశ్యుల ఆత్మాభిమానానికి ప్రతీకగా నిలిచే శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవంను ఏపీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తామనడం హర్షణీయమని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దండి రాకేష్, వి బి జి ఫౌండర్ మడిపడిగే రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 31న శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగోడలో వాసవి మాత మందిరంలో జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వం పట్టు వస్త్రాలు సమర్పించడం అభినందనీయం అన్నారు. త్వరలో హైదరాబాదు నగరంలోని తాజ్ ఫలక్ నూమా ప్యాలస్లో అత్యంత ఘనంగా నిర్వహించబోయే వి 45 కార్యక్రమానికి చంద్రబాబు నాయుడుని ఆహ్వానించినట్లు తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని మడిపడిగే రాజు పేర్కొన్నారు.

## జేఎన్టీయూ విశ్వ విద్యాలయంలో సమస్యలు పరిష్కరించాలి!

### బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షులు ధరావత్ వినోద్ నాయక్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జేఎన్టీయూ విశ్వ విద్యాలయంలో సమస్యలను పరిష్కరించాలని బుధవారం జేఎన్టీయూహెచ్ బంజారా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జేఎన్టీయూహెచ్ బంజారా విద్యార్థి సంఘం నాయకులు భూక్యా రాజ్ కుమార్ ధరావత్ వినోద్ నాయక్ జేఎన్టీయూ హెచ్ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల సమస్యలను తమ దృష్టికి తీసుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నేనావత్ శశి కుమార్, ధరావత్ సింహాద్రి, మోహిత్ నాయక్, కార్తీక్, సాయికిరణ్, భూక్యా విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మారుతి వ్యాగన్ ఆర్ సీఎన్జీ వాహనాల విస్తరణ




సోమాజిగూడ/మేజర్ న్యూస్: రైడ్హెయిలింగ్ కంపెనీలకు అధిక నాణ్యత గల కార్లుడ్రైవర్లు మరియు డ్రైవర్లు/ఫ్లీట్ ఆపరేటర్లకు వాహన యాజమాన్యాన్ని అందించే ఫ్లీట్ మేనేజ్మెంట్ కంపెనీ క్యూ ఫ్లీట్ , షేర్డ్మొబిలిటీ రంగంలో ప్రముఖ వాహన నిర్వహణ సేవా ప్రదాత అయిన మోటో బిజినెస్ సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎం బి ఎస్ ఐ), ఈరోజు హైదరాబాద్లో మారుతి వ్యాగన్ ఆర్ (సిఎన్జి) వాహనాల విస్తరణకు ప్రధాన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. భారతదేశంలో పట్టణ చలనశీలతను పెంచే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తూ క్యూ ఫ్లీట్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో జరిగిన వేడుకలో 51 వాహనాల మొదటి బ్యాచ్ను అధికారికంగా అందజేశారు.క్యూ ఫ్లీట్ దాని కస్టమర్లకు సజావుగా రైడ్-షేరింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తుందనీ, అయితే వాహన లీజింగ్లో దాని విస్తృతవిత నైపుణ్యంతో ఎంబిఎస్ఐ షేర్డ్మొబిలిటీ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని క్యూ ఫ్లీట్ అధినేత వినోద్ కుమార్ వర్మ తెలిపారు. సిఎన్జీ వాహనాల ను తీసుకురావటం పట్టణ ప్రయాణికులకు స్థిరమైన రవాణా పరిష్కారాలను అందించడంలో ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.క్యూ ఫ్లీట్ కి కీలకమైన క్షణాన్ని సూచిస్తుందని, ఎందుకంటే తాము ఎంబిఎస్ఐ తో భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తామన్నారు. హైదరాబాద్ అంతకు మించి మా ప్రభావాన్ని విస్తరిస్తామనీ చెప్పారు. పెరుగుతున్న పట్టణ రవాణా అవసరాలను తీర్చడమే కాకుండా, మా డ్రైవర్లు, భాగస్వాములు మరియు ఉద్యోగుల కోసం స్థిరమైన మరియు సమగ్ర పర్యావరణ వ్యవస్థను సృష్టించడం మా లక్ష్యం అన్నారు. కార్యాచరణ శ్రేష్ఠతను మరియు మా కస్టమర్లకుసజావుగా అనుభవాన్ని కొనసాగిస్తూ కొత్త విభాగాలలో వేగంగా విస్తరించడం మా వ్యూహాత్మక లక్ష్యం గా తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక విస్తరణ ప్రణాళిక భారతదేశంలోని అత్యంత శక్తివంతమైన పట్టణ మార్కెట్లలో వృద్ధి, ఆవిష్కరణ మరియు నమ్మకమైన, అందుబాటులో ఉండే రవాణా పరిష్కారాలను అందించడం పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది అని అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 1,000 ఉద్యోగాలను సృష్టించడం తో పాటుగా ఆర్థిక స్వాతంత్ర్యం మరియు దీర్ఘకాలిక భద్రత కోసం సాధనాలు , అవకాశాలతో డ్రైవర్లకు సాధికారత కల్పించడం ద్వారా రవాణాలో విప్లవాత్మక మార్పులు తీసుకు రావడం. ఆస్తి వినియోగం మరియు సామర్థ్యాన్ని పెంచడానికి ఈ కంపెనీ 24/7 నిర్వహించడం ద్వారా ప్రయత్నిస్తుందనీ వివరిం చారు. ఎంబిఎస్ఐ మేనేజింగ్ డైరెక్టర్ నకావోహి రోషి మాట్లాడుతూ, క్యూ ఫ్లీట్ తో భాగస్వామ్యం ఎంతో ఉపయోగం అన్నారు. విలువైన ఉద్యోగ అవకాశాలను సృష్టించడం మరియు భారతీయ నగరాల్లో భాగస్వామ్య చలనశీలతకుప్రాప్యతను విస్తరించడం మా సమిష్టి లక్ష్యం అన్నారు. బలమైన మరియు స్థిరమైన చలనశీల పర్యావరణ వ్యవస్థను నిర్మించడం ద్వారా, మేము అత్యవసర రవాణా సవాళ్లను పరిష్కరించడం , పర్యావరణ అనుకూల పరిష్కారాల వైపు మార్పును వేగవంతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ సహకారం పట్టణ ప్రయాణ సమస్యలను పరిష్కరించడం కంటే ఎక్కువ గా పనిచేస్తుందని, ఇది భారతదేశ రవాణా ప్రకృతి దృశ్యానికి హరిత , మరింత స్థిరమైన భవిష్యత్తును రూపొందించడం గురించి అని అన్నారు

## లాయర్స్ ఫోరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన... నాంపల్లి కోర్టు అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి



సోమాజిగూడ/ మేజర్ న్యూస్ : నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఆల్ బార్ అసోసియేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , నాంపల్లి కోర్టు బార్ సోసియేషన్ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి తో కలిసి లాయర్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి కురుమ లాయర్స్ ఫోరం సోషల్ జస్టిస్ క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆల్ బార్ అసోసియేషన్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రాజావర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదుల సమాచారాన్ని సేకరించి న్యాయవాదులకు సంబంధించిన క్యాలెండర్ ని రూపొందించి ప్రాక్టీస్ తో పాటు సామాజిక చైతన్యం కోసం విచ్చేస్తున్న న్యాయవాది మా సోదర సమానుడు నర్రి స్వామి అభినందనీయులు అన్నారు లాయర్స్ ఫోరంఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తిని ప్రాక్టీసు మొదలు పెట్టినప్పుడు నాంపల్లి కోర్టు నుంచి పొక్సో మొదలుకొని అనేక కేసుల్లో మంచి ఆర్డర్లను పొందిన కోర్టులో న్యాయవాదుల క్యాలండర్ నీ ఆవిష్కరించడం చాలా సంతోషకరం, రాబోయే రోజుల్లో న్యాయవ్యవస్థలో జడ్జిల నియమాకాలో, బార్ కౌన్సిల్, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటించాలని మా లాయర్స్ ఫోరం కోరుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ గోకుల్, రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, జాయింట్ సెక్రెటరీ రమేష్, సీనియర్ న్యాయవాదులు బి వెంకటేష్ కురుమ, లక్ష్మణ్ యాదవ్, గంప వెంకటేష్, అమర్ గుప్త , హనీఫ్ ఖాన్ , రమణ గౌడ్, షావుకారు శ్రీనివాస్ లతో పాటు అనేకమంది జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు


## రిటైర్డ్ ఉద్యోగుల జ్ఞానసంపద అనుభవాలే గ్రంథాలయాలకు రక్ష : లైబ్రరీ చైర్మెన్ ఉపేందర్‌రెడ్డి

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గ్రంథాలయాల రిటైర్డ్ ఉద్యోగుల జ్ఞానసంపద, అనుభవాలే గ్రంథాలయాలకు రక్షగా నిలుస్తాయని, గ్రంథాలయాల పూర్వవైభవానికి ఉద్యోగులంతా కలిసి రావాలని హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కే. ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్ల కార్యవర్గసమావేశం సిటీసెంట్రల్ లైబ్రరీ చిక్కడపల్లిలో జరిగింది. పెన్సనర్ల సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నూరుశాతం కృషిచేస్తామని చైర్మెన్ ఉపేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు.




## తన తల్లిని వృద్ధాశ్రమంనుంచి తెచ్చుకుని తల్లిలా పోషించుకుంటానని చెప్పి తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాడు-శ్రీకాంత్ శర్మ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రముఖ యూట్యూబ్ చిర్రావూరి కిశోర్,హిం దూ ధర్మచక్రం వ్యవస్థాపకులైన మద్దికుంట శ్రీకాంత్ శర్మపై ఆరోపణలు చేస్తూ, శ్రీకాంత్ శర్మ తల్లి వృద్యాశ్రమంలో ఉందని, తాను వెళ్ళి ఆయన తల్లిని తెచ్చుకుని తన తల్లిలా పోషించుకుంటానని చిర్రావూరి వీడియోలో పోస్ట్ చేశారు. అందుకు గాను బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ శర్మ మాట్లాడుతూ చిర్రావూరి ఉద్దేశ్య పూర్వకంగా తన అమ్మను అడ్డంపెట్టుకుని, తన ప్రతిష్టకు భంగంకలిగించడంకోసం ఇలా మాట్లాడుతున్నాడని,తన తల్లిని,తాను ఎంతో ప్రేమతో చూసుకున్నప్పటికి, మేనల్లుడు మంచినీళ్ళ రాముతో కుట్ర పూరితంగా తనపైన హత్యయత్నం కేసు పెట్టి వెళ్ళిపోయిందన్నారు. గతంలో తన భర్త మరణించిన సందర్భంలో జలమండలిలో కారుణ్య నియామకంకింద ఉద్యోగం పొందడంకోసం తన కొడుకు శ్రీకాంత్ శర్మకు తనకు ఏలాంటి సంబంధంలేదదని, అతను తన కొడుకే కాదుఅని కూతులయిన శ్రీదేవి, శ్రీవిద్యలు నర్సాపూర్‌లోని రామానాయుడు వృద్యామంలో చేర్చారని ఈవిషయాలు ఏవి తెలియకుండా చిర్రావూరి కిశోర్ మాట్లాడడంపపట్ల అతనిమీద చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు. ఈ విషయంలో జలమండలి అధికారులు,,సెకండరి బోర్డు అధికారులు భారీగా లంచాలు తీసుకుని అవినీతికి పాల్పడినట్లు శ్రీకాంత్ శర్మ తెలిపారు.



## అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నిజాంపేట్లోని బేరాక్ చర్చ్ ఎదురుగ వున్నా అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని, సంతోష్ నాయక్ అనే వ్యక్తి మున్సిపల్ చట్టలకు వెతిరేకంగా జీ+2 పర్మిషన్ తీసుకొని జీ+6 అదునవు అంతస్థులు నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని అన్నారు. అలాగే ప్రక్కనే వున్నా సర్వే నెంబర్ 87 ప్రభుత్వ స్థలంలో కొంత ఆక్రమించి ఈ భవనం నిర్మిస్తున్నారని స్థానికంగా వున్నా ప్రజలు ఆరోపిస్తున్నారని వారు గుర్తు చేశారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు ఇటు వైపు చూడకపోవడం అనేక అనుమానాలు వస్తున్నాయని అన్నారు. వెంటనే అటి స్థలాన్ని పరిశీలించి తగు చర్యలు తుసుకోవాలని వారు డిమాండ్ చేస్తారు.

## 1న సంగీత విద్వాంసురాలు వై.రమాప్రభకు రాగరాగిణి ఆత్మీయ సత్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃనగరంలో ప్రతిష్టాత్మక రాగరాగిణి సామాజిక సాంస్కృతిక సేవాసంస్థ 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీత్యాగరాజ పంచరత్న కీర్తనలు వేడుకను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభలో ఫిబ్రవరి1న శనివారం సాయంత్రం 6గం.లకు నిర్వహించనున్నారు. కర్ణాటకసంగీత విద్వాంసురాలు డా.వై. రమాప్రభచే శ్రీత్యాగరాజ పంచరత్న కీర్తనలు -వేడుక నిర్వహిస్తున్నారు ఈమేర కు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షప్రధానకార్యదర్శులు ఎంవి రమణకుమారి, ఎంవీ సుబ్బలక్ష్మిలు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆంధ్రమహిళాసభ కాలేజీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ చైర్‌పర్సన్, సమ్మోహన స్కూల్ ఆఫ్ వోకల్ మ్యూజిక్ వ్యవస్థాపకురాలు డా.వై.రమాప్రభ. ఈవేడకను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు. డా.వై.రమాప్రభకు ఆత్మీయ సత్కారం నిర్వహిస్తున్నట్లు ఎంవీరమణకుమారి, ఎంవీసుబ్బలక్ష్మిలు తెలిపారు



మౌలాలికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు , బీఆర్ఎస్ సీనియర్ నేత తోట నాగేష్ బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి శుక్రవారం సైనిక్ పురి లో జరగబోయే తన కుమార్తె ప్రతిభ ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నేత భాగ్యానంద్ పాల్గొన్నారు. **-(మల్కాజిగిరి,మేజర్ న్యూస్)**

# భక్తి సంగీతం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కళానిలయం సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో గాయని వాణిచే భక్తిసంగీతం కార్యక్రమాన్ని నిర్వహించారు.వసంతపంచమని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్యఅతిథిగా కళ్యాణ ఆనంద పీఠం అధ్యక్షులు డా.పులిగడ్డ హనుమంతరాయ శర్మ హాజరై వాణిని అభినందించారు.సహగాయనిగా పవిత్ర భక్తిసంగీతంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళానిలయం నిర్వాహకులు ఏ.సురేందర్-పుష్పలతలు పాల్గొన్నారు

# కూకట్‌పల్లి జంట సర్కిళ్ల డిసిలపై జర్నలిస్టుల ఆగ్రహం

- జర్నలిస్టుల బూచితో వసూళ్ళకు పాల్పడుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి
- బదనాం చేస్తే ధర్నా చేస్తాం హెచ్చరించిన కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : విలేకరులను బూచిగా చూపిస్తు ఇళ్ళ నిర్మాణదారులను టౌన్ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ప్రెస్క్లబ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కూకట్పల్లి, మూసాపేట జంట సర్కిల్ డిప్యూటీ కమిషనర్లను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ జర్నలిస్టులు మాట్లాడుతూ టౌన్ప్లానింగ్ అధికారులు, సిబ్బంది వ్యవహారశైలితో సమాజంలో జర్నలిస్టుల విలువలు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలేకరులకు డబ్బులు ఇవ్వాలంటూ నిర్మాణదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్ళకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో రాతలు రాయించి వాటిని విలేకరులు రాస్తున్నారంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టౌన్ప్లానింగ్ సిబ్బంది, అధికారులే వారి అవసరాల కోసం సోషల్ మీడియాలో ఉన్నవారిని విలేకరులుగా ప్రచారం చేస్తున్నారని డిసిల దృష్టికి తీసుకువచ్చారు. భవనాల వద్ద డబ్బులు ముడితే ఒక విధంగా ముట్టకపోతే మరోలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. విలేకరులకు డబ్బులు పంచుతున్నామని చెప్పుకుతిరుగుతున్న టౌన్ప్లానింగ్ అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని మూసాపేట డిసి గంగాధర్ను డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై తగిన చర్యలు తీసుకోకపోతే సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని హెచ్చరించారు. మూసాపేట్ సర్కిల్ టౌన్ప్లానింగ్లో ఉన్న అవినీతి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉపకమిషనర్ వంశీకృష్ణకు సూచించారు. ఈ సందర్భంగా డిసిలు వంశీకృష్ణ, గంగాధర్లు మాట్లాడుతూ ఆయా విషయాలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, రాష్ట్ర నాయకులు ఆర్ కె దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎంఎ కరీం, జర్నలిస్టు సంఘం నాయకులు మాణిక్యరెడ్డి, గంగరాజు, సదా మహేశ్, శ్రీనివాస్యాదవ్, చంద్ర, భాస్కర్ చారి, పవన్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలను త్వరగా పరిష్కరించండి



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: యాకుత్ పూర్ నియోజకవర్గ పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్ లోని సింగరేణి కాలనీ లో చెత్త పేరుకుపోవడం దాని ద్వారా డ్రైనేజీ నుండి పొంగిపోలుపోవడం మంచినీటిలో కలుషిత నీరు కలవడం తదితర సమస్యలు ఉన్నాయని చెప్పడంతో జిహెచ్ఎంసి డిప్యూటీ జోన్ కమిషనర్ శైలజ విచ్చేసి సమస్యలు అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ బండ్లను ఉచితంగా ఏర్పాటు చేస్తానని గల్లీలో ఉన్నటువంటి చెత్తను క్లీన్ చేయించి డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరిస్తానని చెప్పడం జరిగింది. వారికి వాంబే కోటర్స్ పక్షాన ధన్యవాదాలు షేక్ మహబూబ్ సిపిఐ ఐఎస్ డివిజన్ కార్యదర్శి మరియు ఇతర పార్టీ నాయకులు తెలిపారు.

# కమిషన్ల కోసం ధాన్యాన్ని పక్కదారి పట్టిస్తున్న అధికారులపై చర్య తీసుకోవాలి

- జిల్లాలో మిల్లులకు అర్హత ఉన్నా.. తప్పుడు సమాచారంతో పక్క జిల్లాలకు ధాన్యం
- పక్క జిల్లా మిల్లులకు కేటాయింపులు చేసినందుకు బస్తాకు రూ. 5 కమిషన్
- కొన్ని మిల్లుల నుంచి ఏక మొత్తంగా రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు దండుకున్న వైనం
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగి బంధువుల అకౌంట్‌లోకి డబ్బులు
- విద్యుత్ కనెక్షన్ లేకున్నా...కెపాసిటీకి మించి కేటాయింపులు
- అన్ని ఆధారాలు ఉన్నాయి.. ఏం ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వనపర్తి జిల్లాలో ధాన్యం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్న డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాశీ విశ్వనాథ్ వనపర్తి డీఎస్ఓ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే అనేక అవినీతి అక్రమాలకు తెర లేపాడన్నారు. జిల్లాలో దాదాపు 40 మిల్లులకు అర్హత ఉన్నా.. తప్పుడు సమాచారంతో పక్క జిల్లాలకు ధాన్యం కేటాయించి తన కార్యాలయంలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి, బందువుల అకౌంట్ లోకి డబ్బులు వేయించుకున్నారని ఆరోపించారు. పక్క జిల్లా మిల్లులకు కేటాయింపులు చేసినందుకు బస్తాకు రూ. 5 దండుకున్నారని, కొన్ని మిల్లుల నుంచి ఏక మొత్తంగా రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు లంచాలు తీసుకుంటున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. పాత డీఎం ఇర్ఫాన్ మరియు డిప్యూటేషన్ మీద వెళ్లిన కాశీ విశ్వనాథ్ తోడు దొంగల్లా దోపిడీ చేసి పీవీ పేరుతో వసూళ్లకు పాల్పడి...ఆపై వాటాలేసుకున్నారని మండిపడ్డారు. విద్యుత్ కనెక్షన్ లేకున్నా, కెపాసిటీకి మించి కొన్ని మిల్లులకు కేటాయింపులు చేశారని, డబ్బులు ఇచ్చిన వారికి సన్నధాన్యం, ఇవ్వనివారికి దొడ్డు రకాలు కేటాయింపులు చేశారని, వీటిపై విచారణ జరపాలని కోరారు. అధికారులు చేసిన నిర్వాకం వల్ల ఉపాధి కోసం మిల్లులు పెట్టుకున్న 40 మందితో పాటు వాటిలో పనిచేసే కార్మికులు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని అవేదన వ్యక్తం చేశారు. కాశీ విశ్వనాథ్ గారు ప్రస్తుతం సివిల్ సప్లై కమిషనర్ కార్యాలయంలో డిప్యూటేషన్ పై పనిచేస్తున్నట్లు తెలిపారు. అధికారుల అవినీతికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని, ఏఒక్కరినీ వదిలిపెట్టే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వివి గౌడ్ సంపత్ కుమార్, గాలిగల్ల సాయిబాబా, మహేందర్ నాయుడు, బత్తుల జితేందర్ గౌడ్, రమేష్ సాగర్, తిరుపతయ్య గౌడ్, దేవర శివ, గౌతమ్ శంకర్, మేఘనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక విజాయలకు 'శత'కోటి వందనాలు!



ముషీరాబాద్,మేజర్న్యూస్ :కవి ఆర్ద్ర మన అంతరిక్ష విజయాలను నమోదు చేస్తున్న శ్రీహరికోట నూరవ ప్రయోగ విజయంపై ఇలా స్పందించారు. అంత రిక్షప్రయోగ వేదికకు శతకోటి వందనా లు ..శ్రీహరికోట అది సైన్స్ విజయాల కోట...గర్విస్తోంది దేశం. ఇక్కడ ఆధ్యాత్మిక వికాసమే కాదు..వైజ్ఞానిక సంపదకు ఢోకాలేదని నిరూపించింది శ్రీహరికోట అంతరిక్షప్రయోగ కేంద్రం. అంతః వీక్షణంలో అంతర్గత ప్రపంచపు లోతులను తెలుసుకోవడమే కాదు అనంత అంతరిక్షంలోకి దూసుకుపోయి విశ్వరహస్యాలను అందిస్తున్న మన శాస్త్రవేత్తల విజయాలకు వందనం!అనూహ్యప్రకృతి విస్మయాలను ఖచ్చితమైన అంచనాలతో విజయాలను నమోదు చేస్తున్న చారిత్రిక ఘట్టాలను ఆవిష్కృతం చేస్తున్న శ్రీహరికోట నీకు జేజేలు!!(ఆర్ద్ర)

# యూట్యూబ్ ఛానల్‌లో జర్నలిస్ట్‌పై పంజాగుట్ట ఏసిపికి ఫిర్యాదు చేసిన శ్రీ నగర్ కాలనీ డివిజన్ బీజేపీ నాయకులు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ లంకల దీపక్ రెడ్డి పై ఒక టీవీ యూట్యూబ్ ఛానల్ లో జర్నలిస్ట్ శ్రావ్య చేసిన అనుచిత వాక్యాలపై శ్రీ నగర్ కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ గారపాటి అనంత లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనంత లక్ష్మి మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డి కార్యకర్తలకు అండదండలుగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కార్యకర్తలను ప్రోత్సహిస్తూ, జూబ్లీహిల్స్ అసెంబ్లీలో బిజెపిని ఒక తాటిపైకి తెచ్చి బిజెపిని తిరుగులేని శక్తిగా చేసినటువంటి నాయకునిపై యూట్యూబర్ శ్రావ్యా చేసినటువంటి వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసిస్తూ శ్రీనగర్ కాలనీ డివిజన్ నాయకులు బి.రూప, శాంతి కుమార్, హరీష్ యాదవ్, శ్రీధర్, గాంధీ కుమార్, సాయి కిరణ్ యాదవ్, రాజేష్, శంకర్ తో కలిసి అనంతలక్ష్మి పంజాగుట్ట ఏసిపి కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత 'డేటా ఇంజనీర్' కోర్సు

## ప్రకటించిన శ్రీ సత్యసాయి సేవా సంస్థ తెలంగాణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ యువతకు విలువైన కెరీర్ అవకాశాలను అందించే ప్రయత్నంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ తెలంగాణ, శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును ప్రవేశపెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ.. వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా ఇంజనీరింగ్ రంగంలో విజయవంతం కావడానికి అవసరమైన నైపుణ్యాలతో నిరుద్యోగ గ్రాడ్యుయేట్లను సన్నద్ధం చేయడం ఈ చొరవ లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కోర్సుకు అర్హత బీఎస్సీ, ఎంఎస్సీ, బీటెక్, ఎంటెక్ లేదా ఎంసీఏలో డిగ్రీలు కలిగి ఉన్న 2021-24 పాస్-అవుట్ గ్రాడ్యుయేట్లందరికీ అవకాశం ఉంటుందన్నారు. శిక్షణా కార్యక్రమం డేటా ఇంజనీరింగ్లో ప్రయోగాత్మక అనుభవాన్ని అందిస్తుందని, పాల్గొనేవారు ఈ రంగంలో సంబంధిత నైపుణ్యాలను పొందేలా చూస్తారని తెలిపారు. ప్రోగ్రామ్లో భాగంగా, విజయవంతమైన అభ్యర్థులు కోర్సు పూర్తయిన తర్వాత ప్లేస్మెంట్ సహాయం కూడా అందుకుంటారని చెప్పారు. డేటా ఇంజనీరింగ్లో కెరీర్లోకి ప్రవేశించడంలో వారికి ఇది సహాయ పడుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం ..లో నమోదు చేసుకోవచ్చన్నారు. లేదా ఫోన్ : 9052372023 నెంబర్ కు కాల్ చేయాలన్నారు.

# మా ఇళ్ళు...కూల్చవద్దు..మాకు న్యాయం చేయండి

● హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు చిన్మయిమార్గ్ బాధితుల వేడ్కోలు ● బాధితులకు అండగా ఉంటాం ● ఎమ్మెల్యే, కార్పొరేటర్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హైడ్రా కమిషనర్ గారూ...మా కాలనీలో 66 అడుగులు రోడ్డు లేదు...ఈసాకుతో..మా ఇళ్ళు...కూల్చవద్దు.., మీరైనా మాకు న్యాయం చేయండి అంటూ మల్కాజిగిరి సర్కిల్ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని చిన్మయిమార్గ్ బాధితులు వేడుకున్నారు. అంతకు ముందు బాధితులు బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి వినతిపత్రం అందచేశారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని బీఆర్ ఎస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. బాధితులతో బయలుదేరి వెళ్లి,హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాధితుల పక్షాన ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ...చిన్మయ మార్గంలో 66 ఫీట్ల మాస్టర్ ప్లాన్ ఉందంటూ, దానికి అనుగుణంగా రోడ్డు ఆక్రమణలకు పాల్పడ్డ ఇళ్లను కూల్చి వేయాలన్న ఇటీవల హైడ్రా కమిషనర్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. దీనికి, స్పందించిన హైడ్రా బృందం కొద్ది రోజుల క్రితం చిన్మయి మార్గ్ లో పర్యటించి, రోడ్డు ఆక్రమణలకు గురైన ఇళ్లను గుర్తించి, మార్కింగ్ చేయడం తో అనేక మంది ఇళ్ళనూ కోల్పోతున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఎమ్మెల్యే, కార్పొరేటర్ సమస్యను వివరించారు. బాధితులు మాట్లాడుతూ..తాము దశాబ్దాల కాలం నుంచి చిన్మయిమార్గ్ ప్రాంతంలోనే సొంత ఇళ్ళు నిర్మించుకొని ఉంటున్నామని, ఇక్కడ ముమ్మాటికి 66 ఫీట్ల రోడ్డు లేనే లేదని , మీరే ఈ విషయంలో మాకు న్యాయం చేయాలని హైడ్రా కమిషనర్ కు మొర పెట్టు కున్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ... త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి వాస్తవా లు తెలుస్తామని,ఎవ్వరూ ఆందోళన చెంద వద్దని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చండి

- అప్పట్లో పోరాటాలు చేశారు.. ఇప్పుడు అధికారంలో ఉన్నారు
- ప్రభుత్వ కళాశాలకు చందాలు ఎందుకో సీఎం స్పందించాలి
- మొగిలిగిద్ద, చించోడ్ ను సీఎం మండలాలుగా ప్రకటించాలి
- ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 29): ఎంతో చరిత్ర కలిగిన మొగిలిగిద్ద మండలాన్ని సీఎం ప్రకటించి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని, అదేవిదంగా చించోడ్‌ను కూడా మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి డిమాండ్ చే శారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి 31న మొగిలిగిద్ద గ్రామాన్ని సందర్శించడం సంతోషకరమైన విషయమని, అభివృద్ధికి అందరూ సహక రిస్తామని అన్నారు. గ్రామాభివృద్ధితో పాటు మొగిలిగిద్ద గ్రామాన్ని మండలంగా చేయాలనేది ఎంతో కాలంగా గ్రామస్థుల డిమాండ్ ఉందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు మండలంకోసం గ్రామస్థులు ఉద్యమిస్తున్న తరుణంలో వాళ్లకు మద్దతు పలికి అప్పటి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులపై దుమ్మెత్తిపోశారని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న వీర్లపల్లి శంకర్ అప్పట్లో మాట్లాడిన వీడియోను ఆయన మీడియా ముందుంచారు. అప్పట్లో పోరాటాలు చేసిన మీరు ఇప్పుడు అధికారంలో ఉన్నారని, అన్న మాట ప్రకారం మొగిలిగిద్ద, చించోడ్ గ్రామాలను మండ లాలుగా ప్రకటించాలన్నారు. ముఖ్యమంత్రి మొదటి సారి నియోజకవర్గానికి వచ్చి ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపనకు హాజరైనపుడు లక్ష్మిదేవిపల్లి మాట తీయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత 200 గ్రామపంచాయితీలు, పలు మండలాలను ఏర్పాటు చేసిందని మరి మొగిలిగిద్దను ఎందుకు మండలంగా చేయలేదో చెప్పాలన్నారు. మొగిలిగిద్ద , చించోడ్ మండలాల విషయంలో కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేస్తే ప్రజలు క్షమించరని అన్నారు. మొగిలిగిద్ద , చించోడ్ లను మండలాలుగా ఏర్పాటు చేస్తే తనవంతుగా మండలానికి కోటి రూపాయల చొప్పున రెండు కోట్ల రూపాయలను అందిస్తాన న్నారు.

జూనియర్ కళాశాల నిర్మాణంపై సీఎం స్పందించాలి...

షాద్‌నగర్ పట్టణంలో చందాలు చేస్తూ నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యవహారంపై సీఎం స్పందించాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వానికి చేతగాక చందాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒకవేళ ప్రభుత్వం ఆ పరిస్థితుల్లో ఉంటే తాను కూడా వస్తుపరంగా కళాశాల భవనం కోసం చందా ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నానని అన్నారు. వివాదాలకు నిలయంగా మారిన సౌత్ గ్లాస్, స్వస్తిక్ పరిశ్రమల యాజమాన్యం నుండి కాలేజికి లక్షల రూపాయల నిధులు సేకరించడాన్ని ఏమనుకోవాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మొగిలిగిద్ద గ్రామస్థులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి రథోత్సవం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 29): చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి రథోత్సవం బుధవారం సాయంత్రం అంగరంగవైభవంగా రథోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది అమావాస్య రోజున రథోత్సవ వేడుకలను నిర్వహించడం అనావాయితీగా వస్తుంది.

ఇందులో భాగంగానే మండల కేంద్రంలోని శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామిల ఉత్సవ మూర్తులను రథంపై పెట్టి గోవింద నామస్మరణతో చేవెళ్ల గ్రామంలోని ప్రధాన రోడ్డుపై రథాన్ని ఊరేగించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వరకు ఈ రథోత్సవాన్ని భక్తులు లాగుతూ తీసుకెళ్లారు. దారిపొడవున భక్తులు రథోత్సవంపై కొలువుదీరిన దేవతలకు పూజలు నిర్వహించారు. గోవిందనామస్మరణతో గ్రామం మర్మోగింది. రథాన్ని లాగేందుకు సైతం భక్తులు పోటీ పడ్డారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద స్వామివారికి అభిషేకం, అర్చన తదితర కార్యక్రమాలను ప్రధాన పూజారులు వామనాచార్యులు, కన్న పంతుల ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈవేడుకల్లో మాజీ ఎంపిపిలు విజయలక్ష్మిరమణారెడ్డి, మంగలి బాల్‌రాజ్, విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతిక్రిష్ణారెడ్డి, దేవస్థానం మేనేజర్ నరేందర్, పూజారులు వాసుదేవ్‌చార్యులు, అనంత్ చార్యులు, శ్రీపాద్ పంతులు, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు అనంత్‌రెడ్డి, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు, అన్ని పార్టీల నాయకులు, గ్రామపెద్దలు, యువకులు, వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర బి.జె.పి. ఆర్గనైజేషన్ మంత్రి చంద్రశేఖర్‌జీని కలిసిన రాష్ట్ర జైన్ సంఘం ప్రతినిధులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జైన్ కమ్యూనిటీ ప్రతినిధి బృందం బుధవారం ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర బి.జె.పి. ఆర్గనైజేషన్ మంత్రి చంద్రశేఖర్‌జీని, రాజ్యసభ సభ్యులు కె. లక్ష్మణ్‌నుకల్సి జైన్ సంఘం ఏదుర్కొంటున్న పలు డిమాండ్లకు సంబంధించి ప్రత్యేకంగా మెమోరాండంను అందించారు. ఈ మెమోండంలో ప్రధానంగా మార్చి,ఏప్రిల్ నెలల్లో జైన సమాజానికి చెందిన మొదటి తీర్థంకరుడు లార్డ్ రిషభ్‌దేవ్, 24వ తీర్థంకరుడు లార్డ్ మహావీర్ జయంతి వస్తున్నట్లు జైన్ సమాజం ప్రతినిధులు రిధేష్ జాగిర్దార్,ముఖేష్ చౌహాన్ లు తెలిపారు. ఇరువురి తీర్థంకరుల జయంతి ఉత్సవాలు వస్తున్నందున, ఆ రోజు సెలవు ఇవ్వాలని, దేశ వ్యాప్తంగా మాంసం దుకాణాలను మూసివేసేవిధంగా కేంద్ర ప్రభుత్వానికి తగిన సందేశాన్ని తెలియజేయాలని వారు కోరారు. ఈ సంవత్సరం రుషభ దేవుని జన్మ కళ్యాణ మహోత్సవం మార్చి,23, మహావీరుడి జన్మ కల్యాణం మహోత్సవం ఏప్రిల్,10వ తేదిన జరుగుతున్నందునను జైన సామాజీక వర్గానికి సంబంధించిన కీలకమైన ఈ అంశాలన్ని పార్లమెంట్‌లో ఉంచి,జైన సమాజానికి తాను పూర్తి మద్ధతు ఇస్తానని రాజ్యసభ సభ్యులు కె. లక్ష్మణ్ తమకు తగిన హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఆ రోజున దేశ వ్యాప్తంగా జైన సంఘాలు, తమ దేవాలయాలు,భవనాలముందు దేవుడి ఫోటోలు ఉంచి ఘనగా పుష్పాంజలి ఘటించాలని,కార్యక్రమానికి మంత్రులు, నాయకులు,అధికారులు,పెద్దలను ఆహ్వానించడం,ప్రసంగించడం,ప్రచార మాధ్యమాల్లో బాగా ప్రచారం చేసి, ఉభయ దేవుళ్ళ సందేశాల సమాచారం ప్రజలకు చేరవేసేందుకు తగిన దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఈ సమావేశంలో జైన్ రత్న సి.ఏ. జస్‌రాజ్ శ్రీశ్రీమల్ జైన్,ముఖేష్ జైన్ చౌహాన్,రిధేష్ జాగిర్దార్ జైన్,స్వాతి జైన్,ఆనంద్ బోహ్రాజైన్, ఆర్.కె.జైన్, సతీష్ హుండియా,దినేష్ మునోత్‌తోపాటు పలువురు జైన్ సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

## హెబ్రోన్ చర్చ్ వివాదంపై విచారణ జరిపించండి ప్రభుత్వానికి పాస్టర్ల విజ్ఞప్తి

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : దశబ్దాలుగా దైవజనుల సేవలో ఉన్న తమను హెబ్రోన్ చర్చ్ లోకి రాకుం డా అడ్డుకోవడం అన్యాయం అని పాస్టర్లు కె ఎం శాంసన్,జాన్ సుబ్బా రెడ్డి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డానియల్, ఎఫ్రైన్,కృపాపావరంలతో కలిసి వారు మాట్లా డుతూ 1969 వ సంవ త్సరం నుండి తాము హెబ్రోన్ చర్చ్ లో ప్రార్ధనలు చేస్తున్నామని,హెబ్రోన్ లో ప్రస్తుతం పరిస్థితి దయనీయంగా ఉందని, కాంపౌండ్ గేటు వేసి భక్తులైన అందరిని లోనికి రానివ్వట్లేదని ఆవే దన వ్యక్తం చేశారు.హెబ్రోన్ ను కేవలం అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ గా మాత్రమే చెవుతున్నారని, అక్కడ భక్తజనులకు ప్రార్ధన చేసుకునే అవకాశం కల్పించక పోవడం దారు ణం అన్నారు.ప్రభుత్వం, పోలీసులు జోక్యం చేసుకుని హెబ్రోన్ గేట్లు త్వరగా తెరిపించాలని తెలిపారు. రౌడీలను, హిజ్రాలను తీసుకొని రావడం ఎంతవరకు సమం జసం అని ప్రశ్నించారు. ఈ విషయ ంలో పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలించాలని కోరారు.

## కాటమయ్య రక్షా కిట్ల వాడకంపై గీతాకార్మికులకు శిక్షణ

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 29): కల్లుగీతాకు తాటి, ఈత చెట్లు ఎక్కే గీతాకార్మికులు ప్రమాదాల బారిన పడకుండ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన గీతాకార్మికులకు పంపిణీ చేస్తున్న కాటమయ్య రక్షా కిట్ల వాడకంపై బుధవారం మాడ్గుల , ఇర్విన్ గ్రామాల్లో ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్, బిసి సంక్షేమశాఖ అధికారి మాధవరెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా అధికారులు కాటమయ్య రక్షా కిట్ల వాడకంపై గీతాకార్మికులకు క్షుణ్ణంగా వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్ మాట్లాడుతూ ఈనెల 30న మాడ్గుల మండలం నాగిల్లలో గీతాకార్మికులకు కాటమయ్య రక్షా కిట్ల వాడకంపై శిఓణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్‌శాఖ, బిసి సంక్షేమశాఖల ఆధ్వర్యంలో వృత్తి లైసెన్స్‌లు కలిగివుండి కల్లుగీతా సొసైటీలలో సభ్యత్వం కలిగిన గీతాకార్మికులకు కాటమయ్య రక్షా కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఆమనగలు సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల్లో రెండో విడతగా 280 కాటమయ్య రక్షణ కిట్ల ను అమంగల్ ఎక్సైజ్ స్టేషన్ కి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కాటమయ్య రక్షా కిట్లపై మూడురోజులుగా 200 మందికి శిక్షణ ఇవ్వటం జరిగిందని ఆయన వివరించారు. ప్రభుత్వం మంజూరుచేస్తున్న ఈ కిట్ల వల్ల గీతాకార్మికులకు ప్రాణహాని జరగకుండ, అంగవైకల్యం జరగకుండా కాపాడుతుందని తెలిపారు.

# ప్రమాదాల నివారణలో వాహనదారుడి పాత్ర

## ఆర్టీఏ ఇన్స్పెక్టర్స్ గంట రవీందర్..జె.సురేష్ కుమార్

చార్మినార్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని, వాటి నివారణలో వాహనదారుల పాత్ర కూడా ఉంటుందని ఆర్టీఏ ఇన్ స్పెక్టర్స్ గంట రవీందర్..జె.సురేష్ కుమార్ వెల్లడించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ఈ ప్రమాదాలను నివారించవచ్చని వారు తెలిపారు. బుధవారంనాడు హైదరాబాద్ నగరంలోని అలీయాబాద్ బీసీ బాలికల హాస్టల్, రాజన్నబావిలోని బీసీ బాలుర హాస్టల్ లో నేషనల్ రైడ్ సేఫ్టీ మాసోత్సాహంలో భాగంగా రోడ్ సేఫ్టీ అవగహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీఏ ఇన్ స్పెక్టర్స్ గంట రవీందర్..జె.సురేష్ కుమార్ మాట్లాడుతూ..ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ వాహనాలు నడపటం వల్ల, రాంగ్ రూట్లలో వాహనాలు నడపటం వల్ల అనేక మంది ప్రాణాలు పోతున్నాయని, మరీ ముఖ్యంగా వీటిలో అమాయకులు ప్రాణాలు పోతున్నాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు. మద్యం, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు వాడకంతోనే రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. మైనర్లు సైతం వాహనాలు నడువుతు ప్రమాదాలకు కారణమవుతున్నారని వారు వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనలకు ప్రకారం అందరూ వాహనాలు నడపాలని,



ప్రమాదాల నివారణలో వాహనదారుడి పాత్ర కచ్చితంగా ఉండాలన్నారు. అవుడే మన రాష్ట్ర ప్రమాద రహిత రాష్ట్రంగా మారుతుందని వారు తెలిపారు. అనంతరం అవగాహన సదస్సుకు వచ్చిన వారితో రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ పద్మ, ఆర్టీఏ కానిస్టేబుల్ మహేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీలుగా ఏ నర్సిరెడ్డి వై అశోక్ కుమార్లను గెలిపించండి

## టిజి యుటిఎఫ్, టిపిటిఎఫ్‌ల సంయుక్త ప్రకటన



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఫిబ్రవరి 27 న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని, మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి టిపిటిఎఫ్ పూర్వ అధ్యక్షుడు వై అశోక్ కుమార్ ను గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీలు పిలువునిచ్చాయి. బుధవారం టిజి యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఇరు సంఘాలు ఉమ్మడిగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థులను పరిచయం చేశారు. ఇరువురు నాయకులు మూడు దశాబ్దాల పైగా ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేసి, నిబద్ధతతో వ్యవహరించారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల సంపూర్ణమైన అవగాహన కలిగి ఉద్యమాలకు నాయకత్వం వహించారు. పాలకుల ఉపాధ్యాయ వ్యతిరేక వైఖరిని ధైర్యంగా ప్రశ్నించారు. 2019 మార్చిలో నల్లగొండ నియోజకవర్గం నుండి ఎన్నికైన నర్సిరెడ్డి గత ఆరు సంవత్సరాలుగా ఆదర్శవంతమైన పనితీరు కనబరిచారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృాఎద్ధి నిధులను పూర్తిగా పాఠశాలలు, కళాశాలల అభివృాఎద్ధికి కేటాయించారు. నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృాఎషి చేశారు. వై అశోక్ కుమార్ టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, యుయస్పిసి స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో టిజెఎసి నాయకునిగా ప్రొ కోదండరామ్ తో కలిసి పనిచేశారు. సామాజిక స్పృాఎహ కలిగిన ఇరువురు అభ్యర్థులకు టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ సంఘాలతో పాటు పలు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు మద్దతు ఇస్తున్నాయని, ఉపాధ్యాయ, అధ్యాపకులు సంఘాలు, అనుబంధాలతో నిమిత్తం లేకుండా, ఏవిధమైన ప్రలోభాలకు గురికాకుండా, విలువలకు కట్టుబడి పని చేస్తున్న ఇరువురు ఉద్యమ నాయకులను గెలిపించి శాసనమండలిలో కామన్ టీచర్ వాయిస్ ను వినిపించే అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ రవి, సిహెచ్ అనిల్ కుమార్, ఎ వెంకట్, ఎన్ తిరుపతి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్, నాయకులు కె జంగయ్య, జి తిరుపతిరెడ్డి, ఎం రవీందర్, ఎం లక్ష్మయ్య, డి రాజయ్య, ఎస్ విజయ్, చావ రవి. సిహెచ్ అనిల్ కుమార్ ఎ వెంకట్. ఎన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పదవ-ఇంటర్మీడియేట్ పరీక్షల్లో మెరుగైన ఫలితాల లక్ష్య సాధనకు కృషి చేయాలి-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జీవితంలో పదవ తరగతి పరీక్ష ఉత్తీర్ణత జీవితంలో తొలిమెట్టని,ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి పదవ తరగతి,ఇంటర్మీడియేట్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా పెట్టుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని డా. బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో పదవ తరగతి-ఇంటర్మీడియేట్‌లో ఉత్తీర్ణత శాతం పెంపుపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితోకల్సి మంత్రివర్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు జీవితంలో తొలిమెట్టని,ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకుగాను విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి,లక్ష్య సాధనకు కృషి చేయాలయాన్నరు. జిల్లాలో టీచర్ల కొరతను పూర్తి చేస్తామని, అన్ని సెబ్జెక్టులకు టీచర్లు ఉన్నారని,అన్ని పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. పిల్లల్లో పరీక్షల భయం ఉండకుండా ముందుకు ప్రత్యేక తరగతుల్లో స్లిప్ టెస్ట్‌,గత ప్రశ్న పత్రాలపై పరీక్షలు నిర్వహించాలని ఆయన సూచించారు. బంగారు తెలంగాణ నిర్మాణంకోసం జ్ఞానవంతులను తయారు చేయడానికి ఉపాధ్యాయులు తమ జ్ఞానాన్ని అందించాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థులు మాట్లాడగలిగే,మెరుగ్గా రాయగలిగే,సమస్యవస్తే ధైర్యంగా ఏదర్కొనేవిధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. జిల్లా పరీక్ష ఫలితాల్లోనే రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులను ఆగస్టు,15న అవార్డు ఇచ్చి సన్మానిచండం జరుగుతుందని, విద్యార్థులు ఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి,వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులందరు కృషి చేయాలన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రసంగిస్తూ హైదరాబాద్ జిల్లాలో గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాల సాధనకు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో ఏక్కడకూడా సబ్జెక్ట్ టీచర్ల కొరత లేదని, మ్యాథ్స్,సైన్స్ సబ్జెక్టులో వెనుకంజలో ఉన్న పిల్లలకు ప్రత్యేక భోధన కల్పించాలని ఆయన సూచించారు. పరీక్షలంటే పిల్లో భయం లేకండా మెరుగైన విద్యా భోధనతో జిల్లాలో ఉత్తీర్ణత శాతంను పెంచాలన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి,జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి, డి.ఐ.ఈ. ఓ. ఒడ్డెన్న,ఎస్సీ,ఎస్టీ,బి.సి.,మైనార్టీ సంక్షేమ అధికారులు కోటాజీ, జి. ఆశన్న, ఇలియాస్ అహ్మద్‌తోపాటు ఉవివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కళాశాలల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, లెక్చలర్స్ తదితరులు పాల్గొన్నారు.



# డా. అగర్వాల్ హెల్త్ కేర్

## ఐపీఓకు గ్లోబల్ ఇన్వెస్టర్ల ఆసక్తి

హైదరాబాద్, మేజర్ న్యూస్: డా. అగర్వాల్ హెల్త్ కేర్ లిమిటెడ్ ప్రారంభ ఐపీఓకు గ్లోబల్ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందనను అందుకుంది. సింగపూర్ ప్రభుత్వం, గోల్డ్మన్ సాక్స్, ఫిడెలిటీ సహా అనేక మందికి చెందిన అంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ. 875.50 కోట్లు సమీకరించింది. ఈ అంకర్ బుక్లో మోర్గాన్ స్టాన్లీ, టోకు యూరప్, మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్, గవర్నమెంట్ పెన్షన్ ఫండ్ గ్లోబల్, నొమురా, పోలార్ క్యాపిటల్ ఫండ్స్, ది ప్రుడెన్షియల్ అష్యూరెన్స్ కంపెనీ, హెచ్ఎస్ బిసి గ్లోబల్ తదితర ప్రముఖ విదేశీ సంస్థలు పాల్గొన్నాయి.ఇప్పటికే, ఆనంద్ రాఠీ, ఎస్బిఐ సెక్యూరిటీస్, మెహతా ఎక్విటీస్, అద్రోయిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్, మాస్టర్ ట్రస్ట్ క్యాపిటల్, గియోజిత్ ఫైనాన్షియల్ లాంటి బ్రోకరేజ్ సంస్థలు ఈ ఐపీవోకు సబ్స్క్రైబ్ రేటింగ్ ఇచ్చాయి. డా. అగర్వాల్ హెల్త్ కేర్ దేశంలో ఆదాయ పరంగా అతిపెద్ద నేత్ర సంరక్షణ సంస్థగా ఉన్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. సంస్థ వార్షిక ఆదాయం ఛ1,332 కోట్లు, నికర లాభం ఛ362 కోట్లు, పన్నుల తర్వాత నికర లాభం ఛ95 కోట్లుగా ఉంది. ఐపీవో తర్వాత దీని విలువ ఛ1,26,983.7 మిలియన్లుగా ఉండనుంది. డా. అగర్వాల్ హెల్త్ కేర్ ప్రస్తుతం 14 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 117 నగరాల్లో 193 కేంద్రాలను కలిగి ఉంది. అంతర్జాతీయంగా 9 ఆఫ్రికన్ దేశాల్లో 16 కేంద్రాలు ఉన్నాయి. సంస్థ చైర్మన్ డా. అమర్ అగర్వాల్ నేతృాఎత్వంలో, నయన సంరక్షణ రంగంలో 35 ఏళ్ల అనుభవంతో అభివృాఎద్ధి చెందుతూ, 25% మార్కెట్ వాటాతో గణనీయమైన స్థాయిలో ఎదుగుతోంది.

### కార్యక్రమ నిర్వహణ కోసం అండగా నిలిచిన పలు కార్పొరేట్ కంపెనీలు

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : సమాజ సేవకు సంక్షేమానికి అంకితమైన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ సేవా భారతి వార్షిక నిధుల సమీకరణ కోసం రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్ 9వ ఎడిషన్ ను ఫిబ్రవరి 2 ఆదివారం గచ్చిబౌలి స్టేడియం లో నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సేవా భారతి అధ్యక్షుడు డి దుర్గారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఉష అయ్యర్, సుమలత, సుయోధన్, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు టీషర్టు వీరు ఆవిష్కరించారు. రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్ కార్యక్రమం ద్వారా వచ్చే ఆదాయాన్ని సేవా భారతి కిషోరి వికాస్ యోజన ప్రాజెక్టు ద్వారా హైదరాబాదులోని మురికివాడలోని ఆడపిల్లల అభ్యున్నతికి ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 1 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గచ్చిబౌలి స్టేడియంలో ఆశ్చర్య గ్రామంలో జరిగే కూడా వచ్చు అనే కార్యక్రమంలో పాల్గొని తమ బిట్టు టీషర్టు తీసుకోవచ్చని సేవ భారతి కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ సందర్భంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్ ) కార్యక్రమాల ద్వారా రన్ ఫర్ ఎ చైల్డ్ కార్యక్రమంలో పాల్గొనాలని వివిధ కార్పొరేట్ సంస్థలకు పిలువునిచ్చారు.

### సైబర్ నేరాలపెరుగుతున్న ముప్పును సమర్థవంతంగా ఎదుర్కొవడం ఎంతో అవసరం -నగర కమిషనర్ సి.వి. ఆనంద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డిజిటల్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆర్.బి.ఐ. అధికారులు,పోలీసులు సమన్వయంతో వ్యవహారించి,సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవల్సిన అవసరం ఎంతో ఉందని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.బి.ఐ.,పోలీసులుకల్సి సమన్వయంగా ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులు,లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలమధ్య సమర్థవంతమైన సమ్వన్యయం ఎంతో అవసరమన్నారు. పోలీస్ కమీషనర్ సైబర్ నేరాలను ఛేధించే సమయంలో ఏదురయ్యే ప్రధాన సవాళ్ళను ఆయన వివరించారు. బ్యాంకులనుంచి ఖాతా వివరాలవంటి కీలకమైన సమాచారం పొందడంలో జాప్యాలు,ధర్యాప్తును వేగం,బాధితులపై ప్రభావం చూపుతున్నాయని ఆయన చెప్పారు. బ్యాంకింగ్ ఫిర్యాదుల్లో ల్యాప్సెస్ ఉదాహరణకు నకిలీ కరెంటు అకౌంట్లు తెరవడం,మ్యూల్ అకౌంట్ల వినియోగం వంటి అంశబూలను నగర పోలీస్ కమీషనర్ వివరించారు. సైబర్ నేరగాళ్ళ ఆధునీక తీరు తెన్నులు, ఆనేక ఖాతాలద్వారా లేయరింగ్, షెల్ అకౌంట్ల వినియోగం, విపిఎన్.లద్వారా జరిపే లావాదేవీలు ట్రాకింగ్ ప్రక్రియను క్లిష్టతరం చేస్తున్నామని ఆయన తెలిపారు. దయచేసి దీనిని ఫిర్యాదుగా భావించకండ, ప్రజల ప్రయోజనాలకోసం మనం కల్సి పనిచేద్దామన్నారు. మోసగాళ్ళ ఖాతాల్లోకి నిధుల బదిలీలను నిరోధించేందుకు వేగంగా స్పందించిన బ్యాంకు అధికారులను సిటీ పోలీస్ కమీషనరేట్ తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. సైబర్ నేర విభాగం రూపొందించిన సిఫారసులను ఆయన సమావేశ ంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఆర్.బి. ప్రాంతీయ డైరెక్టర్ కమల్ ప్రసాద్ పట్నాయక్ మాట్లాడుతూ సవాళ్లను ప్రస్తావించి వేగవంతమైన స్పదన,అవగాహన కర్యాక్రమాలు,కమ్యూనికేషన్ ఛానళ్ళ స్టాండర్టేజేషన్ దృష్టిని పెట్టడం గురించి వివరించారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ. జనరల్ మేనేజర్ రుచి అస్థాన,సెంట్రల్ ఏకనామిక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్‌పై ప్రెసెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా నగర పోలీసుల చర్యలను ఆర్.బి.ఐ. అధికారులు ప్రత్యేకగా ప్రశంసించారు.